
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com



నిజామాబాద్

20 బుధవారం 16 ఆగస్టు 2017





- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- ఊరూరా, వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేసిన మంత్రి పోచారం
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, మేయర్, కలెక్టర్, జేసీ, డీఐజీ, సీపీ

జిల్లా సమగ్ర
అభివృద్ధే లక్ష్యం

- ఆసరా పథకంతో అన్ని వర్గాలకు చేయూతనిస్తున్నాం
- ఎస్సారెస్పీ 'పునరుజ్జీవం'తో ఆయకట్టు స్థిరీకరణ
- వచ్చే రబీ నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా
- అన్ని వర్గాల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం
- 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

.....వివరాలు లోపలి పేజీల్లో

జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, సహకార, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జిల్లాలో 2లక్షల 56వేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఇందుకు నెలకు రూ.27కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. కొత్తగా 13వేల మంది ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయల చొప్పున నెలకు కోటీ 30లక్షల జీవనభృతిని అందిస్తున్నామన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకంతో ఆయకట్టును నీటితో స్థిరీకరిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో చెరువుల పునరుద్ధరణకు రూ.281 కోట్లు ఖర్చు చేశామన్నారు. వచ్చే రబీ నుంచి జిల్లాలో 24గంటల కరెంటు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో రూ.1,571 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జిల్లా ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మంత్రి



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి పోచారం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



సహకార ఎన్నికలు.. సకాలంలో జరిగేనా?

- ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం 6 నెలలే..
- ఇంత వరకు ప్రారంభంకాని ఎన్నికల ప్రక్రియ
- వాయిదా వేసే అవకాశమే ఎక్కువ
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాలకవర్గ సభ్యులు
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 141 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

......వివరాలు 9వ పేజీలో

మైనర్లకు వాహనాలిస్తే.. పెద్దలదే బాధ్యత!

- వయసుతో నిమిత్తం లేకుండా పెద్ద పెద్ద వాహనాలను నడుపుతున్న మైనర్లు
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న వైనం
- పిల్లలు చేసే తప్పులకు పెద్దలకు పడుతున్న శిక్ష
- తల్లిదండ్రులే స్పందిచాలంటున్న పోలీసులు

3



'ఉత్తమ' ఉద్యోగులకు
ప్రశంస పత్రాల అందజేత

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అవార్డులు అందజేశారు.



మంత్రి పోచారం, కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి



డా. వెంకట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి




నర్సింహారావు (ఫిజికల్ డైరెక్టర్)



పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్



ఎన్‌వీ సాంబయ్య (బెటాలియన్ కమాండెంట్) | కె.వెంకటేశర్లు (డీఆర్డీవో పీడీ) | టి.వినోద్‌కుమార్ (ఆర్డీవో, నిజామాబాద్) | డా.సునందరాణి (డీడీ హార్టికల్చర్) | చతుర్వేది (డిప్యూటీ కమిషనర్, కార్మికశాఖ) | వాజిద్‌హుస్సేన్ (జేడీ అగ్రికల్చరల్, ఎఫ్‌ఏసీ) | రమేశ్ (ఈఈ, వాటర్ గ్రిడ్) | సత్యనారాయణ (అసిస్టెంట్ డైరెక్టర్, మైన్స్, జియాలజీ) | టి.సోమయ్య, (ఏసీ, ఎండోమెంట్) | గోవింద్ (జడ్పీ సీఈవో)



డాక్టర్ ప్రతిమరాజ్ (ప్రభుత్వ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్) | శ్రీదర్ దేవల్ల (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) | ఎస్ఏ రషీద్ (కలెక్టరేట్ సూపరింటెండెంట్) | ఎల్.రమణారెడ్డి (ఏవో, ఈ-సేవ) | వి. ప్రభాకర్ (బాలభవన్, సూపరింటెండెంట్, | బావయ్య, భీమ్‌గల్ తహసీల్దార్ | జి.రాజేందర్, తహసీల్దార్, ఆర్మూర్ | ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్, మోపాల్ | విఠల్, తహసీల్దార్, కోటగిరి | గంగాధర్, తహసీల్దార్, బోధన్



ముజీబ్, వర్ని డిప్యూటీ తహసీల్దార్ | కె.శ్వేత, డీటీ, నిజామాబాద్ | వేణుగోపాల్‌గౌడ్, డీటీ, జక్రాన్‌పల్లి | ఎం.శంకర్, నాగన్‌పల్లి వీఆర్‌వో (బోధన్) | డి.వసంతరావు డీటీ, (సివిల్ సప్లై) | సంజీవ్, ఎంపీడీవో, నిజామాబాద్ | సురేందర్, ఎంపీడీవో, డిచ్‌పల్లి | సీతామహాలక్ష్మీ ఎంపీడీవో, జక్రాన్‌పల్లి | వేణుగోపాల్, ఎంపీడీవో, వర్ని | మల్లారెడ్డి, ఎంపీడీవో, బోధన్



డాక్టర్ శ్రీనునాయక్ (ఎన్‌జీవోఎస్) | డాక్టర్ కవితారెడ్డి, (ఎన్‌జీవోఎస్) | కిషన్, (టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు) | సఫియా, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు | నిఖత్ పర్వీన్ (అసిస్టెంట్ జియాలజిస్ట్) | సుహాసిని (అసిస్టెంట్ రిజిస్ట్రార్, సహకార శాఖ) | ఎన్.మోహన్ (ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్) | డాక్టర్ బసంత్‌రెడ్డి, (పశు సంవర్ధక శాఖ) | డాక్టర్ ఎల్.ప్రభాకర్, (పశు సంవర్ధక శాఖ) | హరీష్ స్వరూప్ ఏఈ, (సాగునీటి శాఖ)



డాక్టర్ సునీతాదేవి, (ప్రభుత్వ ఆస్పత్రి) | యూసుఫ్ ఖాన్, (ప్రభుత్వ ఆస్పత్రి) | అక్షాజ్యోతి, (స్టాఫ్ నర్సు) | శ్రీనివాస్, (డీపీఎం, డీఆర్డీఏ శాఖ) | రాజేశ్వర్, (ఏపీవో, బోధన్ డీఆర్డీఏ శాఖ) | విజయ్‌కుమార్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆర్‌డబ్ల్యూఎస్) | భూమన్న (కుక్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, నందిపేట్) | డాక్టర్ విద్యా, పీహెచ్‌సీ, రుద్రూరు | పద్మనాభం నోడల్ ఆఫీసర్, (విద్యా శాఖ) | బి.సంగీత ప్రిన్సిపాల్, (సోషల్ వెల్ఫేర్)



ఈ.సవిత, (స్త్రీ, శిశు సంక్షేమ శాఖ) | సీహెచ్ వెంకటేశ్వర్లు, (ఎంఏవో, బోధన్) | రవిమోహన్‌భట్ రేంజ్ ఆఫీసర్ నార్త్, | ప్రసూన లత (ప్రిన్సిపాల్ జీజేసీ, వర్ని) | సి.పుష్పలత, (బాల్ భవన్ నిజామాబాద్) | సీ.యశ్వంత్‌రావు ఏఈ, విద్యుత్ శాఖ | సునీల్ సానిటరీ సూపర్‌వైజర్, (మున్సిపల్) | గంగాధర్ సానిటరీ సూపర్‌వైజర్, (బోధన్ మున్సిపల్) | వెంకన్న (సూపర్ వైజర్, ఆర్మూర్ మున్సిపల్) | ఖరబీర్ పాషా (ఆడిట్ శాఖ)



గోవింద (ఫైర్‌మెన్, అగ్నిమాపక శాఖ) | ఏడుకొండలు (ఐ అండ్‌పీ ఆర్ ఫొటో గ్రాఫర్) | మహేశ్ (ఈఎం ఆర్‌ఐ) | కిషన్ (మానవత సదన్, డిచ్‌పల్లి) | డి.సాయినాథ్ (రైల్వే ఎస్సై) | మహిపాల్ (హార్టికల్చర్ అధికారి) | పి.కాశిరెడ్డి (రిటైర్డ్ ఎస్సై) | మసూద్ అహ్మద్ (3వ టౌన్ ఏఎస్సై) | శివకుమార్ (ఏసీపీ, ఆర్మూర్) | ఎం.విష్ణు ఆర్ ఎస్సై

పిల్లలు వాహనాలు నడిపితే పెద్దలదే తప్పు

- లైసెన్సు పొందే వయసు రాకుండా వాహనాలు నడుపుతున్న వైనం
- పట్టించుకోని తల్లిదండ్రులు
- ప్రమాదం జరిగితే పెద్దలపైనే కేసు



ఖిల్లా: మారిన ఆధునిక యుగంలో ప్రజా జీవనం వేగంగా మారింది. దీంతో ప్రతీ ఇంటిలో ద్విచక్రవాహనంతో పాటు కార్ల వాడకం పెరిగింది. ఏ చిన్న పని ఉన్నా వాహనంపై వెళ్లడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ఇంటిలోని ప్రతీ ఒక్కరు వాహనం నడుపడానికి ఉత్సాహపడుతున్నారు. ద్విచక్రవాహనం మొదలు కార్ల వరకు వయసుతో తేడా లేకుండా వాహనాలు నడుపుతున్నారు. వాహనం నడిపితే సరిపోదు... ఒకరిని చూసి మరొకరు వాహనాన్ని వేగంగా నడుపుతున్నారు. అలా వాహనాలను వేగంగా నడిపుతూ ప్రమాదాల బారినపడుతున్నారు. వాహనాలు నడిపడానికి నిబంధనలు ఉన్నా.. వాటిని తుంగలో తొక్కడం వల్ల ప్రమాదాలు జరిగి ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్లోతున్నారు. నిబంధలను ఉల్లంఘించి దిచక్రవాహనాపై ముగ్గురు అంతకు మించి కూడా ప్రయాణం చేస్తున్నారు. వాహనం నడిపే సమయంలో ఇతర వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలుకు గురవుతున్నారు. ఖిల్లా రోడ్డులో శనివారం సాయంత్రం ఓ మైనర్ ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడిపి మరో బాలుడిని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో ఆ బాలుడు తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. వాహనడిపింది మైనర్ కావడంతో వాహన యాజమాని అయిన అతని తండ్రిపై కేసు నమోదయింది. దీంతో ఆ తండ్రి చేయని తప్పుకు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. తండ్రిగా బాధ్యతలు మరచినందుకు ఇలా శిక్షకు గురవుతున్నారు. ఇప్పటికైనా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. అనర్థాలు జరుగకుండా చూడాలి.

పెద్దల పర్యవేక్షణ కరువు

ప్రతీ పనికి మైనర్లకు వాహనాలను ఇవ్వడం వల్ల వారు విచ్చలవిడిగా వాహనాలను నడుపుతున్నారు. వాహనం ఇచ్చిన తర్వాత తల్లిదండ్రులు తమ పిల్లలను పట్టించుకోవడం లేదు. దీంతో పిల్లలు నిబంధనలు పాటించక వాహనాలను వేగంగా నడుపుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. పిల్లలకు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు పర్యవేక్షించక పోవడమే ఇందుకు ప్రధాన కారణమని పోలీసు వర్గాలు అంటున్నాయి.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

రామాంజనేయులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనం నడపడానికి లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలి. లైసెన్సులు లేకుండా వాహనాలను ఇచ్చి ప్రమాదాల బారిన పడితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుంది. అందువల్ల మైనర్లకు వాహనాలు ఇవ్వకపోవడమే మంచిది. ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణం చేయరాదు. అది నిబంధనలకు వ్యతిరేకం. నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చు.

మహాత్మా గాంధీ ఆదర్శనీయుడు: మండవ



ధర్మారం(బి)లో మహాత్మగాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మండవ

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం (బీ) గ్రామ సచివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని గ్రామానికి చెందిన త్రిపురనేని గంగయ్య కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం మండవ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గాన్ని ఎంచుకున్న గాంధీజీ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ ఈదర కస్తూరి, ఉప సర్పంచ్ సోమనాథ్, నాయకులు బ్రహ్మానందం, నాగార్జున, ఆంజనేయులు, నాగేశ్వర్‌రావు, సుబ్బారావు, ఈశ్వర్‌రావు, సాయిప్రసాద్, గోపి, ఈవో వెంకటేశ్వర్లు, రైతుమిత్ర సంఘం నేతలు నాగేశ్వర్‌రావు, మురళి, ప్రభాకర్, ప్రశాంత్, రామకృష్ణ, ధన్‌రాజ్, శ్రీనివాస్‌రావు, ప్రవీణ్‌కుమార్, అంజిబాబు తదితరులు పాల్గొప్నారు.

నేటి నుంచి ఈ-ములాఖత్

నిజామాబాద్ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సారంగపూర్‌లోని జిల్లా జైలులో ఈ-ములాఖత్‌ను జిల్లా జైలు సూపరింటెండెంట్ టి.కళాసాగర్ మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు జైలులోని ఖైదీలను వారి సంబంధికులు కలుసుకోవాలంటే నేరుగా జైలుకు వచ్చి కలుసుకునేవారని, ఇకపై ఈ-ములాఖత్ ద్వారా ముందస్తుగా ఆన్‌లైన్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఖైదీలకు సంబంధించిన వివరాలు తెలిపిన తర్వాతనే వారికి ఖైదీతో మాట్లాడడానికి అవకాశం ఇస్తామన్నారు. ఈ-ములాఖత్‌లో ఖైదీల వివరాలు, జైలు వివరాలు పొందుపర్చబడ్డాయని సూపరింటెండెంట్ కళాసాగర్ వివరించారు.

జెండా పండుగను విస్మరించిన ఇరిగేషన్ ఏఈ.. నేతల ఆగ్రహం



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నవీపేట: మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగుర వేయకపోవడం పట్ల స్థానికులు మండిపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ జెండా ఆవిష్కరణకు హాజరుకాకపోగా కార్యాలయం వద్ద ఏర్పాట్లు కూడా చేయించలేదు. దీంతో ఉపసర్పంచ్ పోశెట్టి, ఎంపీటీసీ సూరిబాబు, యువజన సంఘం అధ్యక్షుడు రవి తదితరులు ఏఈ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఏఈ శ్రీనివాస్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రాజేందర్‌గౌడ్ కలెక్టర్ యోగితారాణాకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

పంటలు ఎండుతున్నాయ్.. సింగూరు నీరివ్వండి

- రైతుల సంక్షేమం పట్టని టీఆర్‌ఎస్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు
- మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి




రైతులతో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి: నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగు చేస్తున్న చిన్నసన్నకారు రైతుల పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిజాంసాగర్‌లోకి సింగూరు నీటిని విడుదల చేసి సాగర్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెడుతోందని విమర్శించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, దీంతో పంటలను రక్షించాలంటే నిజాంసాగర్‌లోకి సింగూరు నీటిని విడుదల చేయడం మినహా ప్రత్యామ్నాయం లేదన్నారు. సింగూరు నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని మాజీ మంత్రి తప్పు పట్టారు. రైతుల సంక్షేమం పట్టని ఈ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. అనంతరం ఆయన ఎడపల్లి మండలంలోని పలువురు రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రామ్మోహన్, ఎల్లయ్య యాదవ్, మం డల మైనారిటీ సెల్ అధ్యక్షుడు జావీద్‌బాబా, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఫర్హాన్, మాజీ ఎంపీపీ గైని పోచయ్య, నాయకులు మచ్కూరి గంగాధర్, సూరిబాబు, బంజ కామప్ప. మాసపురం సాయిలు, శ్యాం, ఎల్కి సంతోష్‌రెడ్డి, ఆసిఫ్, పాషా, జహీర్, సంతోష్‌గౌడ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నిజామాబాద్ రూరల్: కొత్తపేటలో కల్లుగీత కార్మికుడు టి.రాజాగౌడ్ తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అదుపుతప్పి కిందపడి గాయపడ్డాడు

••• ప్రాజెక్టుల సమాచారం •••



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.00	90.31	9.287	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్ర్కీన్ 1 - జయ జానకి నాయక - 10.40, 04.30, 7.20.
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.30.
స్ర్కీన్ 2 - నేనే రాజు నేనే మంత్రి - 10.40, 07.25
జయ జానకి నాయక - 01.35.
ఫిదా - 04.30, 10.25.
స్ర్కీన్ 3 - లై - 10.45, 1.25, 4.20, 7.20, 10.20.

- నిజామాబాద్ అర్బన్

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

- ఏసీపీ మోహన్ ఉద్బోధ



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ మోహన్

రెంజల్: మతాలకు అతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని బోధన్ ఏసీపీ మోహన్ హితవు పలికారు. మంగళవారం ఆయన నీలా గ్రామంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. వినాయక చవితి, బక్రీద్, దుర్గామాత ఉత్సవాలను అందరు కలిసి నిర్వహించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీలాలో 144 సెక్షన్ అమలులో ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సమావేశంలో రుద్రూరు ఎస్సై అనిల్‌రెడ్డి, సర్పంచ్ పోశెట్టి, గంగాకృష్ణ, రఘు, రాఘవేందర్, లింబాద్రి, ఖలీం, ఇస్మాయిల్, సుల్తాన్, ఖ య్యూం, ఫసల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఫైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

టార్పాలిన్లకు దరఖాస్తుల ఆహ్వానం



గంగమల్లు,
వ్యవసాయ అధికారి, నందిపేట

ఆంధ్రజ్యోతి: మండలానికి ఎన్ని టార్ఫాలిన్ యూనిట్లు మంజూరైనాయి?

ఏవో: 100 మాత్రమే. అందులో పూర్తిగా టార్పాలిన్లు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే.

ఆంధ్రజ్యోతి: ఒక్కోక్క టార్ఫాలిన్ విలువ ఎంత?

ఏవో:మార్కెట్ ధరరూ.2500. 50 శాతం సబ్సిడీ పోనురూ.1250కే ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆసక్తి గల రైతులు ఏం చేయాలి?

ఏవో: సీఆర్ అసోసియేట్స్ బోధన్ పేరిట రూ.1250 డీడీ తీయాలి.

ఆంధ్రజ్యోతి: డీడీని ఎవరికి ఇవ్వాలి?

ఏవో: పట్టదారు పాసుపుస్తకం జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తును మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలి.

ఆంధ్రజ్యోతి: చివరి గడువు ఏమైనా ఉందా?

ఏవో: గడువు అంటూ ఏమీ లేదు. కాని యూనిట్లు తక్కువగా ఉన్నందున ముందు ఉన్న రైతులకే అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి:ఇంకా ఏమైనా వసువులు రైతులకు సబ్సిడీపై ఇస్తున్నారు?

ఏవో: ప్రభుత్వ స్కీంలు ఏమీ లేవు. వచ్చినప్పుడు పత్రికల ద్వారా ప్రకటనలు ఇస్తాం.

ఆంధ్రజ్యోతి:ఏరువుల కొరత ఏమైనా ఉందా?

ఏవో: నాలుగు సొసైటీల్లో కాంప్లెక్స్, యూరియ ఎరువులు పుష్కలంగా ఉన్నాయి.

- నందిపేట

లెన్స్ స్టోరీ

వృథాగా ఉన్న బోరు బావి



నందిపేటలో మండల కేంద్రంలోని పలుగుట్ట సమీపంలో ఉన్న దర్గాలో ఉన్న బోరు వృథాగా ఉంది. కరెంట్ కనెక్షన్ లేకపోవడంతో భక్తులకు దాహార్తిని తీర్చడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బోరుబావిని వినియోగంలోని తీసుకురావాలని కోరుతున్నారు. భక్తుల దాహర్తిని తీర్చాలని వేడుకుంటున్నారు.

- నందిపేట

నందిపేటలో రోడ్డు పైనే మాంసం విక్రయాలు



రోడ్లపైనే ఉన్న మాంసం, చేపల విక్రయ కేంద్రాలు



స్వైర విహారం చేస్తున్న పందులు

- డ్రైనేజీలోనే వ్యర్థ పదార్థాలు
- పందుల స్వైర విహారం
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్

నందిపేట: మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపైనే మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. కొత్త బస్టాండ్ నుంచి హైస్కూల్ మీదుగా వాల్గోట్ కాంప్లెక్స్ వరకు రోడ్డుకు ఇరువైపులా మటన్, చికెన్, చేపల దుకాణాలు వెలిశాయి. చాలా కాలం నుంచి దుకాణాల నిర్వహణ రోడ్లపైనే సాగుతోంది. ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నేటీ ఆధునిక యుగంలో ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్నారు. కాని మాంసం విక్రయాల కేంద్రాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. కొత్త బస్టాండ్ ప్రక్కనే చేపల మార్కెట్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మాంసం విక్రయాల కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న మాంసం విక్రయ కేంద్రాలు ప్రధాన డ్రైనేజీపైన ఉన్నాయి. గొర్రెలు, మేకలు, కోళ్లు, చేపల వ్యర్థాలను డ్రైనేజీలో వేస్తున్నారు. మురికి నీరును అందులోనే పారవేస్తున్నారు. ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ దారిపైనే పాదచారులు, వాహనదారులు ఇతరులు మాంసపు దుకాణాల వెనుక భాగంలో ఉన్న తపాల కార్యాలయం ఖాళీ స్థలంలో మల, మూత్ర విసర్జన చేయడంతో వాసన భరించలేక ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రక్కనే ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలు ఉండడంతో దుర్వాసనను భరించలేక విద్యార్థులు వాంతులు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇంతటి కలుషిత వాతావరణంలో ఈగలు, దోమలు అధిక సంఖ్యలో పెరిగి మటన్, చికెన్, చేపల ముక్కలపై వాలతున్నాయి. వాటిని భుజించిన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మాంసం విక్రయ కేంద్రాల ముందు వినియోగదారులు ద్విచక్ర వాహనాలు నిలపడంతో వాహన దారులు పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రతీ ఆదివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఆర్టీసీ, పెద్ద వాహనాల డ్రైవర్లు విసుగు చెందుతున్నారు. ప్రజలను దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయ కేంద్రాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..



నందిపేటలో మాంసం విక్రయ కేంద్రాలకు స్థల సేకరణ చేయడానికి అధికారులు స్పందించాలి. ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంటే అక్కడే ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో ప్రైవేట్ భూములను కొనుగోలు చేసి ఇవ్వాలి. ఇందుకు గ్రామాభివృద్ది కమిటీ సభ్యులు సహకరించాలి. మాంసం విక్రయదారులు సైతం సమ్యమానం పాటించాలి. కేటాయించిన స్థలంలోనే నిబంధనల ప్రకారం ఉండాలి. హద్దులు మీరోద్దు.

- మాన్పూర్ భూమేష్, గ్రామస్థుడు, నందిపేట

'నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడుదాం'

ఆర్మూర్ అర్బన్: భగత్‌సింగ్, అల్లూరి, నేతాజీల స్ఫూర్తితో నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడుదామని పీడీ ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుమన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో పీడీ ఎస్‌యూ ఆధ్వర్యంలో 1947 ఆగస్టు 15న జరిగింది. అధికార మార్పిడా స్వాతంత్ర్యమా అనే అంశం పై మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న అధికార బదలాయింపు జరిగిందే తప్ప నిజమైన స్వాతంత్ర్యం కాదన్నారు. ఏడు దశాబ్దాలు గడిచిన పేదల బతుకుల్లో మార్పు రాలేదన్నారు. నాడు బ్రిటీష్ వాళ్లు, నేడు అమెరికన్ సామ్రాజ్య గుప్పిట్లో భారత దళారి పాలకులు దేశ సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. కులం, మతం పేర మారణహోమాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని అరాచకలు జరుగుతున్న దేశంలో స్వాతంతం వచ్చినట్లా అని ప్రశ్నించారు. లేదా స్వాతంత్ర్య ఫలాలు ఎవరు అనుభవిస్తున్నారన్నారు. నిజమైన స్వాతంత్ర్యం కోసం జాతీయోద్యమ నేతల పోరాట స్ఫూర్తితో కులోన్మాద , మతోన్మాద ఆగడాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు దేశ సంపద ప్రజలందరికి పంచేలా నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, రోజ, సౌందర్య, పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీభాషిత పాఠశాలలో శ్రీకృష్ణ, సత్యభామ వేషధారణలో విద్యార్థులు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని శ్రీభాషిత హైస్కూల్‌లో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో బాలే శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్టాష్టమి వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో ఉట్టే కొట్టే కార్యాక్రమం అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు మన సంస్కృతి సంప్రదాయాలను ఆచరించాలన్నారు. పాశ్చాత్యఅలవాట్లకు దూరంగా ఉండి భారతీయ సంస్కృతిని ఆచరించాలన్నారు. అనంతరం ఆర్డీవో విద్యార్థులతో కలిసి దాండి ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోలపల్లి సుంధర్, డైరెక్టర్ పోలపల్లి కమల, ప్రిన్సిపాల్ శైలజ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వాణిరెడ్డి, పీఆర్వో రజిత రెడ్డి, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని వింగ్స్ పాఠశాలలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, చిన్ని కృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లు పాల్గొని చిన్ని కృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్ని కృష్ణున్ని వేషాధారణలో ఉన్న చిన్నారులు ఉట్టికొట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వింగ్స్ పాఠశాల కరస్పాండెంట్ సాహెర్‌హుసెన్, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని రామాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవా సందర్భంగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టికొట్టడంలో గెలుపొందిన పిల్లలకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, సాక్సుల పంపిణీ

నందిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం టీఆర్‌ఎస్ నాయకులు ఎస్‌జీ తిరుపతి విద్యార్థులకు షూ, సాక్సులను ఉచితంగా అందజేశారు. పాఠశాలలోని మొత్తం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ముత్తెన్న, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రభాకర్ గౌడ్, చేపూర్ నారాయణ తదితరులు ఉన్నారు.

గోడ గడియారం వితరణ: నందిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు గోడ గడియారాన్ని నందిమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తాటికాయల సుభాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజు, రాజ్‌కుమార్, రామ్మోహన్, చిలుక శ్రీనివాస్, మైసర్ శ్రీనివాస్, ఎరోజ్ రవి, టి రాజుగౌడ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు షూ, సాక్సులు విరాళంగా అందజేస్తున్న తిరుపతి

భారతమాత విగ్రహం ప్రతిష్ఠాపన



ఆవిష్కరిస్తున్న మంగి రాములు మహారాజ్

నందిపేట:మండలంలోని సిర్పూర్ గ్రామంలో భారతమాత విగ్రహన్ని మంగళవారంప్రతిష్ఠాపించారు. ముందుగా శ్రీకేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకుడు శ్రీమంగి రాములు మహారాజ్ భారత మాత విగ్రహనికి పూజలు చేశారు.భారతమాత సేవా సమితి, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్రం భోజారాం, ఎంపీటీసీ సభ్యులు నిర్థోష్‌రెడ్డి, నాయకులు గంగారెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, లస్మవ్వ, భారతమాత సేవా సమితి అధ్యక్షుడు గంగనవీన్, ఉపాధ్యక్షుడు సురేష్, గంగాధర్, ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు కిషన్, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, చంటి, ప్రభాకర్,సాయిరాం,సాగర్, సురేష్, ప్రశాంత్, రాకేష్, దయానంద్, మహేష్, అనిల్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

షెడ్డు నిర్మాణానికి విరాళం

నందిపేట: మండలంలోని వెల్మల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో షెడ్డు నిర్మాణంకు గ్రామస్థులు విరాళం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డికి కెప్టెన్ శ్రీను రూ.5వేలు నగదు అందజేశారు. అలాగే స్థానిక సర్పంచ్ దొబ్బల రాజు రూ.10వేలు, ఉప సర్పంచ్ వన్నెల్‌దాస్ శేఖర్ రూ.11వేలు నగదు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అలాగే నవయుగ యూత్ సభ్యులు షెడ్డు నిర్మాణం చేయడానికి నిధులు సమకూర్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కోట గంగామణి, టీఆర్‌ఎస్ నాయకులు కోట జాన్, దొబ్బల సంతోష్, తల్వేద తిరుపతి, పాఠశాల కమిటీ చైర్మెన్ కటికె గంగాధర్ తదితరులు ఉన్నారు.

క్షత్రియ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎన్‌సీసీ కేడేట్ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, ఉన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ముస్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ముస్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్



బైక్‌ర్యాలీలో పాల్గొన్న ముస్లిం యూత్ సభ్యులు



నందిపేటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ ఉమాకాంత్

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బాలెశ్రీనివాస్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ పోతున ర్సయ్య గ్రామీణ తాగునీటి సరఫరా ఇఇ రమేష్, ఎంఈవో, పీఆర్‌ఏజీ కార్యాలయాలో ఎంఈవో రాజగంగారాం, డీఈ బాబురాం తివర్ణ పతాకాలను ఎగురవేశారు. పెర్కిట్ , మామిడిపల్లి, ఆలూర్, సుర్బిర్యాల్, ఫత్తేపూర్, అంకాపూర్, ఇస్సాపల్లి,ఖానాపూర్, చేపూర్, మంథని, గగ్గుపల్లి, మిర్ధాపల్లి గ్రామాలలో సర్పంచ్‌లు లక్కారం విజయలక్ష్మీ, రవిగౌడ్, బియాంక్ గణేష్, కళాశ్రీప్రసాద్, ఇట్టెడి భారతి, వెంకటరాజ్, సిరిసిల్ల పుష్ప, మెట్టునరేష్, మూగ ప్రభాకర్, సత్యానారాయణ, మెట్టు మౌనిక, రాస జగదీష్, యాల్ల ఇందిర, పిప్రి , మచ్చర్ల మగ్గిడి, ఖానాపూర్ గ్రామాలలో సర్పంచ్‌లు బండలక్ష్మణ్, బొడ్డు గంగామణి, చింత సరస్వతి, పెంబర్తి మమత, గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురువేశారు. అలాగే ఆలూర్, పెర్కిట్, అంకాపూర్, ఫత్తేపూర్, గోవింద్‌పేట్, సొసైటీలలో చైర్మన్లు నలిమెల మోహన్‌రెడ్డి, నచ్చుచిన్నారెడ్డి, మారగంగారెడ్డి, శ్రావణ్ రెడ్డి, నల్లమహేందర్‌రెడ్డి, త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. అదే విధంగా విజయ్ హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత, ప్రిన్సిపాల్ కవితా దివాకర్ పాల్గొన్నారు. విజయ్ విద్యార్థుల దేశనాయకుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. శ్రీభాషిత పాఠశాల, కాంతి హైస్కూల్, మానస హైస్కూల్, విశాఖహైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ లు పోలపల్లి సుందర్,కాంతి గంగారెడ్డి, మానస గణేష్, విశాఖ గంగారెడ్డి పాల్గొన్నారు. విశాఖ నగర్‌లో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మోతె రామాగౌడ్, వినాయక్‌నగర్ లో కాలని కమిటీ అధ్యక్షుడు బట్టు నరేందర్ త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలో వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాలు, యువజన సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్సిఫ్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌కుమార్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శివకుమార్ స్థానిక ముస్సిపల్ కార్యాలయంలో ముస్సిపల్ చైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేందర్‌కుమార్, మార్కెట్‌కమిటీలో మార్కెట్‌కమిటీ చైర్మన్ యామాద్రి కవితాభాస్కర్, అంబేద్కర్ చౌరస్తా వద్ద టీడీపీ పట్టణ అధ్యక్షుడు జివి. నర్సింహరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వ ర్యంలో పట్టణ అధ్యక్షుడు గంగామోహన్‌చక్రు, అశోక్ నగర్‌లో నెహ్రూ విగ్రహం ఎదుట మాజీ ముస్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, గోల్‌బంగ్లా వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, సర్వసమాజ్ భవన్‌లో సర్వసమాజ్ అధ్యక్షుడు బండారి మధుసుధన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సీతారాం , అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పింజ భూమేశ్వర్, బాలికల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంజూల, బాలుర పాఠశాలలో హరిత, దేవాంగ సంఘంలో సంఘం అధ్యక్షుడు కొయ్యల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ ఆలయంలో ఎస్ఎస్‌కె సమాజ్ అధ్యక్షుడు మదన్‌మోహన్, ప్రజ్ఞ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ప్రజ్ఞ గంగామోహన్, శ్రీచంద్ర హైస్కూల్‌లో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్, వింగ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ సాబీర్ హుస్సేన్, ముస్సిపల్ వర్కర్స్ కార్యాలయంలో ముస్సిపల్ వైస్‌చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, గాంధీ విగ్రహం ఎదుట జంబిహనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సుంకరి రంగన్న, లయన్స్ భవన్‌లో లయన్స్ అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి పదోవార్డులలోని అంగన్‌వాడీ పాఠశాలలో కౌన్సిలర్ బోండ్ల సుజాత, భజరంగ్‌దళ్ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వివిధ యూత్ అసోసియేషన్ సభ్యులు, ముస్లిం యూత్ సభ్యులు , బైక్ ర్యాలీ నిర్వహించి జై భారత్ జైజై భారత్ అంటూ నినాదాలు చేశారు.

మాక్లూర్ : 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గురిజాల శిరీష, తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ ప్రసాద్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ రాంసింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామునాయుడు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం అనిల్‌కుమార్, శ్రీచంద్ర టెక్నోస్కూల్‌లో చైర్మన్ పోల్కం చంద్రశేఖర్, కాకతీయ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకోటేశ్వర్‌రావ్, గంగాఫార్మసిలో చైర్మన్ కౌషిక్, వీఆర్‌ఈసీలో ప్రిన్సిపాల్ విక్రమ్‌లు జెండా ఎగురవేశారు. బీజేపీ కార్యాలయం ఎదుటు అధ్యక్షుడు గంగారెడ్డి, టీఆర్‌ఎస్ కార్యాలయం ఎదుట పార్టీ అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట వెంకటేశ్వర్‌రావ్‌లు జెండా ఎగురవేశారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సక్రియానాయక్, వైస్ ఎంపీపీ అడేందర్, ఏఈ కిషన్‌నాయక్, ఎంపీటీసీలు కోక హైమద్, ధర్మారావ్, ఏపీవో విద్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

నందిపేటలో..

నంది పేట: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం వాడవాడల రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయంపై తహసీల్దార్ ఉమాకాంత్, పోలీస్ స్టేషన్‌లో ఏస్ఐ ఏమిరెడ్డి జాన్‌రెడ్డి, పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ అంకంపల్లి యమున, పీహెచ్‌సీలో డాక్టర్ రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఏండి షాకీర్ హుస్సేన్, రాజానగర్ దుబ్బా ప్రాంతంలో ఇస్రో శాస్త్రవేత్త నామ నరేష్, కుల సంఘాల పెద్దలు, వ్యాపారస్తులు, యువజన సంఘాల సభ్యులు, పాఠశాల హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

నందిపేట మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్రీయ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు నక్కల భూమేష్ ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షుడు మంద దేవన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాల గంగాధర్, డాక్టర్ అహ్మద్, గొల్లపల్లి సురేష్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ మజారోద్దిన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాన్పూర్ భూమేష్, జిల్లా నాయకులు సయ్యద్, ఉషోద్దిన్,వార్డుసభ్యులు సుభాష్, మహిమూద్, ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నందిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్రీయ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు బండి నర్సాగౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నందిపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 70వ స్వతంత్ర్య దినోత్సవం వేడుకలను లయన్స్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పిస్క గంగాధర్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెద్దోల్ల దేవన్న, మారంపల్లి గంగాధర్, బద్దం సాయరెడ్డి, డాక్టర్ సాబేర్, తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

నందిపేట మండల కేంద్రంలో భారతీ జనతా పార్టీ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు ఎలిగేటి రాజ్‌కుమార్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకుడు చందు, గంగాధర్ గౌడ్, వీరేశం, ఏర్రం ముత్యం, మండల నాయ కులు పంచరెడ్డి ఎర్రన్న, భోజన్న, శ్రీనివాస్ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.



విద్యార్థుల సంబురాలు



ఊరేగింపు నిర్వహిస్తున్న నవోదయ విద్యార్థులు



జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ముస్సిపల్ చైర్మన్





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షలకొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

నిజామాబాద్ జిల్లా అభివృద్ధే లక్ష్యం

■ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పోచారం

(నిజామాబాద్-ఆంధ్రజ్యోతి)
ఎందరో త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చింది. అన్ని వర్గాలకు ఆ ఫలాలు అందుతున్నాయి. దశాబ్ద కాలం జరిగిన ఉద్యమం వల్లనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. బంగారు తెలంగాణలో భాగంగా పథకాలను అమలు చేస్తున్నాం. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతోందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, సహకార, పట్టుపరిశ్రమల శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు పారదర్శకంగా, న్యాయబద్ధంగా సుపరిపాలన అందించే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలో 2లక్షల 56వేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఇందుకుగాను నెలకు 27 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్తగా 13వేల మంది ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయల చొప్పున నెలకు కోటీ 30లక్షల జీవనభృతిని అందిస్తున్నామన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సారెస్పీకి 80 టీఎంసీల నీళ్లను రివర్స్ పంపింగ్ ద్వారా మేడిగడ్డ నుంచి తరలిస్తామన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టును ఈ నీటితో స్థిరీకరిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ పూర్వ జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీటిని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చెరువుల ఆధునికీకరణ కోసమే ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకాన్ని చేపట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ఉభయ జిల్లాల్లో 1500 చెరువు పనుల కోసం ఇప్పటి వరకు 281 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు. వచ్చే రబీ నుంచి జిల్లాలో 24గంటల కరెంటు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొత్తగా జిల్లాలో సబ్ స్టేషన్లను మంజూరు చేశామన్నారు. లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ యేడాది ఖరీఫ్‌లో 1,571 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జిల్లాలోని రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 3లక్షల రైతులకు వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి 4వేల రూపాయల బెట్టుబడిని అందిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కులవృత్తులను ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీతో డ్రిఫ్ ఇరిగేషన్, పాలీహౌస్ ద్వారా అధిక దిగుబడి పొందేందుకు కృషి చేస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో గొల్లకుర్మలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. 19వేల గొర్రెల పెంపకందారులకు రెండేళ్లలో 250 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 75 శాతం సబ్సిడీతో ఈ గొర్రెల యూనిట్లను అందిస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,631 యూనిట్లను అందించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 2,961 యూనిట్లను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఉభయ జిల్లాల్లో 1,645 గ్రామాల్లో సుమారు 6లక్షల కుటుంబాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని అందిస్తామన్నారు. ఉభయ జిల్లాల పరిధిలో 4వేల కోట్ల రూపాయలను మిషన్ భగీరథ కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2లక్షల 2వేల మంది కూలీలకు పని కల్పించి వారి కుటుంబంలో ఆదాయం పెరిగే విధంగా చూశామన్నారు. గృహనిర్మాణం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మాణం చేస్తున్నామన్నారు. జిల్లాకు 5,020 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. జిల్లాలోని దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ కొనసాగుతోందన్నారు. హరితహారం కింద ఇప్పటి వరకు ఈ యేడాది 1.45లక్షల మొక్కలు నాటామన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఇచ్చిన సహకారం మరువలేనిదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దఫేదార్‌రాజు, నగర మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, ఆకుల లలిత, డీఐజీ శివశంకర్‌రెడ్డి, కలెక్టర్ యోగితా రాణా, సీపీ కార్తికేయ, జేసీ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా 'ఉత్తమ' అధికారులకు అవార్డులు

◆ 220 మంది అధికారులకు అందజేసిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు మంత్రి పోచారం మంగళవారం అవార్డులను అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో జేసీ రవీందర్ రెడ్డి, బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్, ఏడవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్, జడ్పీసీఈవో గోవింద్, గ్రౌండ్ వాటర్ డీడీ జగన్నాథ్‌రావు, ఉద్యాన పట్టుపరిశ్రమల శాఖ అధికారి సునందరాణి, కార్మికశాఖ డీసీ చతుర్వేది, వ్యవసాయశాఖ ఇన్‌చార్జి జేడీ వాజీద్‌హుస్సేన్, వాటర్‌గ్రిడ్ ఈఈ రమేష్, పశు సంవర్ధకశాఖ ఇన్‌చార్జి జేడీ బాలిక్‌అహ్మద్, గనులు, భూగర్భ శాఖ ఏడీ సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ డీఎం హరికృష్ణ, పంచాయతీరాజ్ డీఈ జలేందర్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి కిషన్, దేవాదాయ శాఖ ఏసీ సోమయ్య, జిల్లా ఆడిట్ ఆఫీసర్ రాము, బాలభవన్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్‌లు ఉన్నారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులకు అవార్డులను అందజేశారు.

కలెక్టరేట్ సిబ్బంది..

శ్రీధర్ ఏవో, సూపరింటెండెంట్ ఎస్‌ఏ రషీద్, ఈ-సేవ ఏవో రమణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కార్తిక్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాయిస్నేహిత్‌గౌడ్, డ్రైవర్‌సంజీవ్, ఆఫీస్ సబార్డినేట్లు వై.సునీత, అమ్జద్, రాజు.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్..

భీంగల్ తహసీల్దార్ బావయ్య, ఆర్మూర్ తహసీల్దార్ రాజేందర్, మోపాల్ తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, కోటగిరి తహసీల్దార్ విఠల్, బోధన్ తహసీల్దార్ గంగాధర్, వర్ని నయాబ్ తహసీల్దార్ ముజీబ్, నిజామాబాద్ నయాబ్ తహసీల్దార్ కె.శ్వేత, జక్రాన్‌పల్లి నయాబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్, బోధన్ మండలం నాగన్‌పల్లి వీఆర్వో ఎం.శంకర్, రెంజల్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, బోధన్ జూనియర్ అసిస్టెంట్ స్రవంతి, సోంపేట్ వీఆర్వో ప్రదీప్, నిజామాబాద్ ఆర్డీవో ఆఫీస్ సబార్డినేట్ ఒడ్డెన్న, పోచంపాడ్ వీఆర్‌ఏ గోలిపోశెట్టి, మల్లాపూర్ వీఆర్‌ఏ రాజ్‌కుమార్, బోధన్ టెక్నికల్ మేనేజర్ జమీర్ అహ్మద్, కంప్యూటర్ ఆపరేటర్ హన్మాండ్లు.

పోలీస్ డిపార్ట్‌మెంట్..

శివకుమార్ ఏసీపీ, ఎం.విష్ణు ఆర్‌ఎస్సై, నర్సింలు ఏఎస్సై, బషీర్ ఏఎస్సై, రాములు హెచ్‌సీ, పీసీలు స్వామిగౌడ్, సురేందర్, వేణు గోపాల్, షకీల్, రవికిషన్, కనకయ్య, అఫ్సర్, హకీం, రోమియోఅలెగ్జాండర్, జూనియర్ అసిస్టెంట్లు నర్సింలు, సుజికి, మహేందర్ యాదవ్.

పౌర సరఫరాల శాఖ..

డి.వసంతరావు డిప్యూటీ తహసీల్దార్, గంగాధర్ డ్రైవర్.

జిల్లా పరిషత్..

నిజామాబాద్ ఎంపీడీవో సంజీవ్, డిచ్‌పల్లి ఎంపీడీవో సురేందర్, జక్రాన్‌పల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సిరికొండ ఎంపీడీవో శ్రీనివాస్, వర్ని ఎంపీడీవో వేణుగోపాల్, బోధన్ ఎంపీడీవో మల్లారెడ్డి.

సహకార శాఖ..

సుహాసిని అసిస్టెంట్ రిజిస్ట్రార్, శివకుమార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్.

గ్రౌండ్ వాటర్..

నిఖత్‌పర్వీన్ అసిస్టెంట్ జియాలొజిస్ట్.

ఎక్సైజ్..

ఎన్.మోహన్ ఇన్స్‌పెక్టర్, బానోత్‌పటేల్ ఎస్సై, ఎం.ప్రభాకర్ ఎస్సై.

పశుసంవర్ధక శాఖ..

డాక్టర్ బసంత్‌రెడ్డి, డాక్టర్ ఎల్.ప్రభాకర్, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ కె.సంతోష్, హన్మంత్ రెడ్డి, గంగాప్రసాద్, జూనియర్లు గంగరాజు, పద్మావతి, మంజుల, భాస్కర్, శివ ప్రసాద్, సైఫుద్దీన్, సయ్యద్ ఇస్మాయిల్, మారుతి.

సాగునీటి శాఖ..

ఏఈ హరీష్‌స్వరూప్, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ఆఫీస్ సబార్డినెంట్ ప్రసాద్.

మత్స్యశాఖ..

పి.ఎల్లయ్య.

ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాద్..

డాక్టర్లు సునీతాదేవి, యూసుఫ్‌ఖాన్, గోపాల్‌సింగ్, తిమ్మారెడ్డి, కిరణ్, స్టాఫ్‌నర్సు అక్షాజ్యోతి, ల్యాబ్‌టెక్నిషియన్ హిమాయత్.

డీఆర్‌డీఏ..

శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, అనిల్‌కుమార్, సూదం వెంకటేశ్, శ్యామల, సురేష్.

డ్వామా..

రాజేశ్వర్, సాయిబాబా, శంకర్, కళ్యాణి, రవీందర్, కృష్ణ, రజిత, మహిపాల్, ముకేష్, నారాయణ.

తాగునీటి శాఖ..

ఏఈ ఏ.విజయ్‌కుమార్.

సాంఘిక సంక్షేమ శాఖ..

భూమన్న, నాందేవ్, రాజేంద్రప్రసాద్, సంతోష్.

డీఎంఅండ్‌హెచ్‌వో...

డాక్టర్ విద్యా రుద్రూరు, డాక్టర్ రాకేష్ నవీపేట్, స్టాఫ్‌నర్సులు సుజన, రమవ్వ, యాదమ్మ, విజయలక్ష్మి, ఫార్మాసిస్టు వెంకట్.

విద్యాశాఖ..

నోడల్ ఆఫీసర్ పద్మనాభం , రాజేశ్వర్, ఇందిరా, శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, పి.సుధాకర్‌రావు.

సోషల్‌వెల్ఫేర్..

ప్రిన్సిపాల్ సంగీత, డి.తారాలత, డి.స్వప్న.

స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ..

ఈ.సవిత, లలిత, శాంత, సుజాత, రాధిక, సరస్వతి, కిరణ్.

ఇంటర్మీడియట్ శాఖ..

ప్రసూనలత ప్రిన్సిపాల్ వర్ని, చిన్నయ్య ప్రిన్సిపాల్ బాల్కొండ.

డెయిరీ..

దస్సునాయక్.

వ్యవసాయ శాఖ..

వ్యవసాయాధికారులు సీహెచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, వ్యవసాయ విస్తర్ణ అధికారులు విక్రం, స్నేహ, వసంతలక్ష్మి, రాకేష్, సాయిలు.

ఫారెస్టు..

రవిమోహన్‌భట్(రేంజ్ ఆఫీసర్ నార్త్), ఎంఏ అజీజ్ (ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్).

బాలభవన్ సిబ్బంది..

సి.పుష్పలత, కె.విజయ.

బీసీ సంక్షేమం..

డి.యాదగిరి, చంద్రమ్మ.

గిరిజన సంక్షేమం..

రజిత.

విద్యుత్ శాఖ..

ఏఈ సీ.యశ్వంత్‌రావు, జి.గంగాధర్ జూనియర్ లైన్‌మెన్.

మున్సిపల్ కార్పొరేషన్..

సునీల్ సానీటరి సూపర్‌వైజర్, యాదమ్మ వర్కర్. బోధన్ సానీటరి సూపర్‌వైజర్ గంగాధర్, సాయమ్మ వర్కర్, ఆర్మూర్ సూపర్‌వైజర్ వెంకన్న సూపర్‌వైజర్, శంకర్ వర్కర్.

పంచాయతీరాజ్ శాఖ..

కార్యదర్శులు కె.సుభాష్‌చంద్రబోస్, భరత్‌చంద్ర, జాకీర్ హుస్సేన్, జాకీర్, మారుతి, సాయిరాం, ముత్తెన్న, ప్రవీణ్.

ఆడిట్ శాఖ..

ఖరబీర్‌పాషా.

పబ్లిక్ రిలేషన్..

ఏడుకొండలు ఫోటోగ్రాఫర్.

ఈఎంఆర్ఐ సిబ్బంది..

మహేష్.

అగ్నిమాపక శాఖ సిబ్బంది..

గోవింద.

రైల్వేపోలీస్ సిబ్బంది..

డి.సాయినాథ్ ఎస్సై, గురుదాస్ కానిస్టేబుల్.

రవాణా శాఖ..

ఏఎంవీఐ కె.రవీందర్‌రెడ్డి . కలెక్టర్ పీఏ ఎన్.రాములు, హెచ్‌వో మహిపాల్, యూబీఐ నెమలిమురళీధర్‌రెడ్డి, ఎస్‌బీఐ వెంకటజయ ప్రకాష్, గ్రామీణ బ్యాంకు స్రవంతి, ఆంధ్రా బ్యాంక్ గంగాసాగర్, సిండికేట్ రోహిత్‌ప్రకాష్, కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డ్ సరిత, కలెక్టరేట్ అటెండర్లు గణేష్, వెంకటేశ్ ఉన్నారు.

ఎన్‌జీవోస్..

డాక్టర్ శ్రీనునాయక్, డాక్టర్ కవితారెడ్డి, టీఎన్‌జీవో కిషన్, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ సఫియా, రోటరీక్లబ్ పూర్వ కార్యదర్శి సంతోష్, సత్యసాయి సేవాసమితి ప్రవీణ్‌కుమార్, బోధన్ విజయసాయి, కరస్పాండెంట్ కృష్ణమోహన్, ఎన్‌జీవో ఉషా, మండల సమాఖ్య ఆర్మూర్ లక్ష్మి, మండల సమాఖ్య కోటగిరి చంద్రకళ, ఇన్నర్‌వీల్ నిజామాబాద్ అధ్యక్షురాలు వి. జయశ్రీ, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జె.నారాయణ, సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎంఏ సుఖూర, రోటరీక్లబ్ దర్శన్‌సింగ్‌లకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను ప్రధానం చేశారు.

(ఆంధ్రజ్యోతి- నిజామాబాద్)

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. భారత జాతీయోద్యమ స్ఫూర్తితో అహింస మార్గంలో, శాంతియుతంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధారణంగా కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు అంత తొందరగా కుదురుకోవని కానీ ఈ పరిస్థితిని రాష్ట్రం సమర్ధవంతంగా అధిగమించిందన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21శాతం వృద్ధి రేటుతో దేశంలోనే ఆగ్రగామిగా నిలిచామన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల రీడిజైన్, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పథకాలతో రాష్ట్రం ముందుకు దూసుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వవిప్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వవిప్‌తో పాటు ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి, జేసీ సత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి విప్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే రైతు బాగుండాలి. రైతులకు ముఖ్యంగా నీరు, విద్యుత్, పెట్టుబడి కావాలి. ఇలా రైతులను ప్రోత్సహించేందుకై యేటా బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో 1,05,472 మంది రైతులకు రూ. 445.99 కోట్ల పంట రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన 1,58,593 మంది రైతులకు రూ.42.44 కోట్ల నష్టపరిహారంగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి పంటల పెట్టుబడులకై ఎకరానికి రూ.4వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసేందుకు పథక రచన చేస్తున్నామన్నారు. రూ.16.65 కోట్ల నిధులతో సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా సబ్సిడి విత్తనాలను, ఎరువులను సరఫరా చేశామన్నారు.

రూ.27.8 కోట్లతో గొర్రెల పంపిణీ..

గొల్లకుర్మల అభివృద్ధికై ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.27.8 కోట్ల నిధులతో 2,167 గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికై కోటి 77లక్షల చేప పిల్లలను 186 చెరువుల్లో వేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు రూ.23 కోట్లు మంజూరు చేశామన్నారు.

565 చెరువుల్లో పనులు పూర్తి..

చెరువుల పునరుద్ధరణకై ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో మిషన్ కాకతీయ కింద 2 విడతల్లో 754 చెరువుల్లో పనులు చేపట్టగా 565 చెరువుల్లో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ 3వ విడతలో రూ.76.59 కోట్లతో 185 చెరువుల పునరుద్దరణ, శాశ్వత మరమ్మతులకై అనుమతులు లభించిందన్నారు. కామారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయడానికై ఉపయోగపడే ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాకు 22వ ప్యాకేజీ ద్వారా గోదావరి జలాలు వస్తాయన్నారు. వీటీ ద్వారా కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో 1.87లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు.

సంక్షేమ పథకాల్లో ముందంజ..

రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోంది. ప్రజలు, ఉద్యోగులు, రైతులు, వృత్తి పని వారి అవసరాలను గుర్తించి వారి సంక్షేమానికి రాష్ట్ర ఆదాయంలో సగభాగం కేటాయిస్తున్నాం. జిల్లాలో 2.46 లక్షల రేషన్ కార్డు దారులకు రూపాయికి కిలో బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. జిల్లాకు 2015-16 సంవత్సరానికి 2,675 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు రూ. 167.78 కోట్లు మంజూరయ్యాయని ఇందులో బాన్సువాడ, బీర్కుర్ మండలాల్లో 255 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 15 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఆసరా పథకం కింద రూ.2.63 కోట్లు పించన్లను లబ్ధిదారులకు ప్రతీ నెలా పంపిణీ చేస్తున్నామన్నారు. రూ.3 కోట్ల జీవన భృతి కింద బీడీ కార్మికులకు అందిస్తున్నామన్నారు. 3,767 ఒంటరి మహిళలకు ప్రతీ నెలా రూ. 37.67 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పథకం కింద జిల్లాలో 942 మంది లబ్ధిదారులకు రూ.7.7 కోట్ల డబ్బులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 630 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.14.30 కోట్ల రుణ సహాయం అందించామన్నారు. స్త్రీ నిధి సహకారబ్యాంకుల ద్వారా 293 సంఘాలలోని 3534 మంది సభ్యులకు రూ.9.46 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. భూమి లేని 29 మంది దళితులకు 75 ఎకరాల భూమిని ఈ సంవత్సరం పంపిణీ చేయడం జరిగిందన్నారు.

కామారెడ్డి జిల్లాను పచ్చగా మారుస్తాం..

ఆకుపచ్చని కామారెడ్డి జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రభుత్వం హరితహారం పెరిట కోట్లాది మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1.35 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా ఇప్పటివరకు 93.75లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. 98 గ్రామ పంచాయతీల్లో వందశాతం మొక్కలు నాటడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2,26,579 కూలీలకు 56.23 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ఇందుకుగాను కూలీలకు రూ.73.49 కోట్లు వేతనాలు చెల్లించమన్నారు. జిల్లాలోని 112గ్రామ పంచాయతీల్లో వందశాతం మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం..

జిల్లాను విద్య రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు సన్న బియ్యాన్ని సంక్షేమ హాస్టల్‌లకు సరఫరా చేస్తున్నామన్నారు. 174 పాఠశాలల్లో డిజిటల్ విద్యనందించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో జిల్లాలో రెండు బీసీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో సదుపాయాలను రోగులకు కల్పిస్తున్నామన్నారు. తల్లీబిడ్డలకు అవరసరమైన 15 వస్తువులు అందించేందుకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1,116 కేసీఆర్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద గర్భిణులకు 4 విడతల్లో రూ.12 వేలు అందించాలని నిర్ణయించామన్నారు.

ఇంటింటికీ 'భగీరథ' నీళ్లు..

జిల్లాలోని ఇంటింటికీ స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లను అందించనున్నామన్నారు. జిల్లాలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. సింగూరు సెగ్మెంట్ నీటి శుద్ధి ప్లాంటు సెప్టెంబరు 30 వరకు, ఎస్సారెస్పీ నీటి శుద్ధి ప్లాంట్లు అక్టోబరు 30 వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 43 నివాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, అక్టోబరు 30 లోగా 88 నివాస ప్రాంతాలకు డిసెంబరు 31లోగా 703 నివాసపు ప్రాంతాలకు తాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నూతన కలెక్టరేట్‌కు రూ.35 కోట్లు..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రూ.35 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. టెండర్ దశలో ఉన్నాయన్నారు. పీఎంజీఎస్‌వై, నాబార్డ్ నిధుల ద్వారా 33 రోడ్ల నిర్మాణ పనులకు రూ.66.36 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు 345 పనులకు రూ.202.35 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 612 సీసీ రోడ్లకు రూ.29.41 కోట్లు మంజూరు కాగా 210 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు రూ.16.8 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో సాదాబైనామాల అమలులో 93.3శాతం ప్రగతి సాధించామన్నారు.

కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కామారెడ్డి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని పట్టణంలో ప్రధాన రోడ్ల నిర్మాణం, పార్కింగ్ స్థలాలు, పార్కులు, డంపింగ్ యార్డులు, సీసీ కెమెరాల ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాలను చెత్త రహిత ప్రదేశాలుగా ప్రకటించి చెత్తను రోడ్లపై వేయకుండా నిషేదించడం జరిగిందన్నారు. స్మృతి వనాల ఏర్పాటుకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. టీఎస్ఐపాస్ కింద జిల్లాలో 46 పరిశ్రమలకు సంబంధించి 137 దరఖాస్తులు రాగా 99 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చామన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకోని జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న మహిళలకు 3.31 లక్షల చీరలను పంపిణీ చేయనున్నామన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి ..

జిల్లాలో శాంతి భద్రతల పర్యావేక్షణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. కామారెడ్డి జిల్లాను వందశాతం నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మణిమాల, ఆర్డీవో శ్రీను, డీఎస్పీ ప్రసన్నరాణి, డీఈవో మదన్‌మోహన్, పీడీ చంద్రమోహన్‌రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమాశాఖ అధికారులు దేవీదాస్, గంగాధర్, నీటి పారుదలశాఖ అధికారి బన్సీలాల్, వ్యవసా యా శాఖ అధికారి నాగేంద్రయ్య, ప్రజాప్రతినిధులు సుష్మ, ముజీబుద్దీన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

‘సహకార’ ఎన్నికలు సకాలంలో జరిగేనా?

● ప్రస్తుత పాలక వర్గాల పదవీకాలం 6 నెలలే ● ఇంత వరకు ప్రారంభం కాని ప్రక్రియ ● వాయిదాకే ఎక్కువ అవకాశం

కామారెడ్డి: సహకార ఎన్నికలు ఈసారి సకాలంలో నిర్వహించడంపై అందరిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మరో 6నెలలు మాత్రమే పదవి కాలం ఉంది. ఎన్నికలు సకాలంలో జరగాలంటే 6నెలల ముందు నుంచే దీనికి సంబందించిన ప్రక్రియ మొదలు కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి అదేశాలు లేకపోవడంతో ఎన్నికలు వాయిదా పడడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 141ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో రెండు మత్స్య సహకార సంఘాలు కూడా ఉన్నాయి. 2013 జనవరి31న, ఫిబ్రవరి 2న రెండు విడతల్లో ఈ సంఘాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నికలు నిర్వహించింది. 2013 ఫిబ్రవరి 18న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థకు ఎన్నికలు నిర్వహించారు. ఈ రెండిటికి కూడా జిల్లా స్థాయిలో పాలకవర్గాలు ఏర్పడ్డాయి.

● వచ్చే జనవరిలోనే సహకార సంఘాలకు ఎన్నికలు జరగాలి..

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చే జనవరిలో సహకార ఎన్నికలు జరగాలి. దీనికి సంబందించిన ప్రక్రియ ఇప్పుడు ప్రారంభం అయితేనే సకాలంలో ఎన్నికలు జరుగుతాయి. సంఘాల్లో సభ్యుల వివరాలు, పుస్తకాల అప్‌డేట్, ఇతర వివరాలు కూడా సేకరించే పనులు ప్రారంభించాలి కానీ ఇంతవరకు కూడా ప్రభుత్వం నుంచి జిల్లాలకు ఎలాంటి సమాచారం అందలేదు.

● మారిన పరిస్థితి..

జిల్లాల పునర్విభజన కారణంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న సహకార సంఘాలన్ని రెండు జిల్లాల పరిధిలోకి వెళ్లాయి. కామారెడ్డి జిల్లాలో 55, నిజామాబాద్ జిల్లాలో 86 సంఘాలు ఉన్నాయి. కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తే పాత జిల్లాల స్థాయిలో నిర్వహిస్తారా, కొత్త జిల్లాల పరిధిలో నిర్వహిస్తారా అనే విషయంలో ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. కొత్త జిల్లాల స్థాయిలో ఎన్నికలు నిర్వహించాలంటే సహకార బైలాలో పలు మార్పులు చేయాల్సి ఉంటుంది. అర్‌బీఐ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో పలు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ఎన్నికలు సకాలంలో నిర్వహించడం కష్టమే. అందుకే ప్రస్తుతం సహకార సంఘాలు, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల పాలకవర్గం గడువును మరో 6 నెలల పాటు పొడగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పాలకవర్గాల పదవి కాలం గడువు సమీపిస్తుండడంతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం గురించి అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

● కొత్త మండలాల సమచారం కోరిన కమిషనర్..

జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఏర్పడిన కొత్త మండలాలకు సంబందించిన సమాచారాన్ని సహకారశాఖ కమిషనర్ సంబంధిత జిల్లాల అధికారులను కోరినట్లు సమాచారం. దీని ప్రకారం కామారెడ్డి జిల్లాలో రాజంపేట్, రామారెడ్డి, బీబీపేట్, నస్రూల్లాబాద్, పెద్దకోడప్‌గల్ కొత్తగా ఏర్పడిన మండలాల్లో సహకార సంఘాలు ఎన్ని ఉన్నాయి ఆస్సలే లేని మండలాలు ఎన్ని ఉన్నాయి. వీటికి సంబందించి ఒక్కో సహకార సంఘం పరిదిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎంతమంది సభ్యులు ఉన్నారనే సమాచారం సేకరిస్తుంది. మండలానికి కనీసం ఒక్క సంఘం అయిన ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమాచారం రాలేదు..



సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదు. ఏదైన సమాచారం వస్తే తెలియజేస్తాం. ఎన్నికలకు సంబంధించిన నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది.

- గంగాధర్, జిల్లా సహకార శాఖ అధికారి, కామారెడ్డి




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు


వేడుకలను వీక్షిస్తున్న కలెక్టర్ కూతురు, కొడుకు




కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

జయహో..

- ● ఉభయ జిల్లాల్లో వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ● జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ● ఆకట్టుకున్న ఆయా శాఖల శకటాల ప్రదర్శన
- ● ఆయా జిల్లాల అభివృద్ధిపై మంత్రి పోచారం, విప్ గోవర్ధన్ ప్రసంగం

ఉభయ జిల్లాల్లో మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ గం పగోవర్ధన్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.






బాన్సువాడలో జాతీయజెండాకు వందనం చేస్తున్న భాస్కర్‌రెడ్డి


వేడుకల్లో విద్యార్థుల విన్యాసం


మహిళా శిశు సంక్షేమ శాఖ శకటం



నిజామాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ శకటం


వ్యవసాయ శాఖ శకటం


కామారెడ్డి డీఆర్‌డీఏ శాఖ శకటం


నీటి పారుదల శాఖ శకటం




నిజామాబాద్ నగర పాలక సంస్థ శకటం


నిజామాబాద్‌లో వేడుకలకు హాజరైన మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్యే బిగాల, జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు


నిజామాబాద్‌లో విద్యార్థుల నృత్యప్రదర్శనలను తిలకిస్తున్న మంత్రి పోచారం, కలెక్టర్ యోగితారాణా


పంచాయతీ రాజ్ శాఖ శకటం







నిజామాబాద్ జిల్లా క్రేందంలో విద్యార్థినుల నృత్యప్రదర్శన


కామారెడ్డి జిల్లా క్రేందంలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఎ/సి - కూకట్‌పల్లి

వెంకటాద్రి ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని మయూరి - వరంగల్ | సాయికృష్ణ - కరీంగనగర్ | దేవి ఎ/సి - నిజామాబాద్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ

మరియు అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
Big Cinemas బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15 | **జ్యోతి** - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | **శ్రీసాయిరాం** - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | **సుష్మ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00 | **నర్తకి** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । బుధవారం 16 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హాలో..హాలో.. కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ
త్వరలో లక్ష టేకు స్టంప్స్‌పంపిణీ



మహ్మద్ అబ్దుల్ మాలిక్,
వ్యవసాయాధికారి, ఏర్గట్ల

ఆంధ్రజ్యోతి: రైతులు ఖరీఫ్‌లో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు ?

ఏవో: మండలంలో వరి, మొక్కజొన్న, సోయ, పసుపు పంటలు సాగు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఖరీఫ్ పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారు ?

ఏవో: మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 11వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. అందులో వరి 3200, మొక్కజొన్న 2500, సోయబీన్ 2500, పసుపు 3000 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే పూర్తి చేశారా ? ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఎంత వరకు పూర్తి చేశారు ?

ఏవో: మండలంలో రైతు సమగ్ర సర్వే పూర్తి చేశాం, అలాగే వాటిని ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేస్తున్నాము. ఇంకా రెండు రోజుల్లో పూర్తి అవుతుంది.

ఆంధ్రజ్యోతి: భూసార పరీక్షలు ఎప్పటి నుండి మొదలు పెడుతున్నారు ?

ఏవో: ఏర్గట్ల మండల అగ్రికల్చర్ కార్యాలయంలో రెండు మినీ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: హరితాహారంలో భాగంగా రైతులకు ఎలాంటి మొక్కలు అందజేస్తున్నారు ?

ఏవో: లక్ష టేకు స్టంప్స్ వస్తున్నాయి. ఆసక్తి గల రైతులు వ్యవసాధికారులను సంప్రదిస్తే వారికి అందజేస్తాము.

-ఏర్గట్ల

మూడేళ్లైనా ముందుకు సాగని రోడ్డు నిర్మాణం

● ఇంకా పూర్తికాని పనులు ● రోడ్డుపై ఉన్న కంకరతో ప్రయాణికుల ఇబ్బందులు ● ఇది రెండు మండల కేంద్రాల మధ్య దారి దుస్థితి



మండల కేంద్రానికి వచ్చే దారిలో కంకర వేసి వదిలేసిన దృశ్యం



రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత ఇలా..

ఏర్గట్ల: మోర్తాడ్, ఏర్గట్ల మండలా మధ్య డబుల్ రోడ్డు నిర్మాణాకి గత కాంగ్రెస్ ప్రభుత్వం 15 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు కోసం మంజూరు చేయగా ఇప్పటీ రోడ్డు వెడల్పు పనులు అసంతృప్తిగానే మిగిపోయింది. ఈ రోడ్డు పనులు మోర్తాడ్ నుంచి పాలెం, తిమ్మాపూర్, ఏర్గట్ల బట్టాపూర్, తడపాకల్ పుణ్యక్షేత్రం వరకు వేయాల్సి ఉండగా మూడేళ్ళు గడిచిన ఇప్పటి వరకు పనులు పూర్తి కావడం లేదు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఇప్పటి వరకు ముగ్గురు కాంట్రాకర్‌లు మారిన పనులు పూర్తి కావడం లేదు. మండలంలోని ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దానికి ఆయన స్పందించి పనులు వేగవంతంగా చేయించారు. కాని కథ మళ్లీ మొదటికొచ్చింది. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ నుంచి ఏర్గట్ల ఎస్సారెస్పీ కెనాల్ వరకు అలాగే మండల కేంద్రంలోని సొసైటీ నుంచి బట్టాపూర్ మీదుగా తడపాకల్ వరకు పనులు పూర్తి చేశారు. కానీ పాలెం నుంచి తిమ్మాపూర్, ఏర్గట్ల ఎస్సారెస్పీ కెనాల్ నుంచి సొసైటీ వరకు రోడ్డు పనులను గత మూడు నెలల నుంచి నిలిపివేశారు. రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో కంకర ఉండటం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవడమే కాక, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాళ్లు ఎగసిపడి తగిలి గాయలపాలవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏర్గట్ల నూతన మండలంగా ఏర్పడటం వల్ల ప్రయాణిలు రద్దీ పెరగడం, అలాగే పుణ్యక్షేత్రాలైన తడపాకల్, గుమ్మిర్యాల్‌కు వచ్చే భక్తులు ఈ రోడ్డుపై ప్రయాణం సురక్షితంగా లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు ..



మూడేళ్ల క్రితం ప్రారంభించిన రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికి పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రంకు వెళ్లాలంటే మోర్తాడ్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. కానీ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో కమ్మర్‌పల్లి మీదుగా వెళ్లాల్సి వస్తుంది. అధికారులు వెంటనే ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నాము.

- క్యాతం మహేందర్, గ్రామస్థుడు, తాళ్ల రాంపూర్

ప్రమాదకరంగా మారిన రోడ్డు ..



డబుల్ రోడ్డు కోసం ఉన్న రోడ్డును పాడు చేసి పూర్తిగా కంకరతో నింపారు. పనులు ఆగిపోవడం వల్ల కంకర మీద నుండే ప్రయాణించాలంటే ప్రమాదకరంగా మారింది. అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం వల్ల గమనించకపోతే ప్రమాదం జరిగి గాయాలపాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు ఆగిపోయిన పనులను పూర్తి చేయాలి.

- బద్దం లింగారెడ్డి, గ్రామస్థుడు, ఏర్గట్ల

డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రమేష్‌ను అభినందన

వేల్పూర్ : డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న వేల్పూర్‌కు చెందిన డాక్టర్ రమేష్ వైద్య రంగంలో సేవలు అందించినందుకు గాను రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డాక్టర్ రమేష్‌ను అభినందించారు. ఆర్మూర్ సబ్ డివిజన్‌లో అత్యధికంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అత్యధికంగా చేస్తూ ఆరోగ్య సేవలు అందించినందుకు గాను జిల్లా వైద్యరంగం తరపున సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. వేల్పూర్‌కు చెందిన డాక్టర్ రమేష్ సీఎం చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అభినందించారు.



డాక్టర్ రమేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

పెద్దగుంత తవ్వారు..నిర్లక్ష్యంగా వదిలేశారు !

● గుంత తవ్వి మూడు నెలలు కావస్తున్నా స్పందించని వైనం ● భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు ● పట్టించుకోని అధికారులు

వేల్పూర్ : మిషన్ భగీరథ పనుల్లో భాగంగా మండలంలోని జాన్కంపేట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రం ముందు వాటర్‌ట్యాంక్ నిర్మాణం కోసం తవ్విన లోతైన పెద్దగుంత ప్రమాదకరంగా ఉంది. పాఠశాలకు చెందిన విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలు ఆటలాడేకునే గ్రౌండ్‌లో ఈ గుంతను తవ్వడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతను తవ్వి సుమారు మూడు నెలలు గడిచిపోతున్నప్పటికి ట్యాంకు నిర్మాణ పనులు మొదలు పెట్టకపోవడం శోచనీయం. పిల్లలు గుంతను గమనించకుండా ఆడుకుంటు వెళ్లి అందులో పడే ప్రమాదం పొంచిఉంది. ప్రమాదవశాత్తు గుంతలో పడిన పిల్లలు పైకి ఎకేందుకు వీలులేకుండా చాలా లోతుతో వెడల్పుగా గుంతను తవ్వారు. దీంతో తమ పిల్లలకు ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోన్న భయాందోళనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో ఏ మాత్రం వర్షం కురిసిన గ్రౌండ్‌లోని వర్షం నీరంత ఈగుంతలోకి చేరే అవకాశం ఉంది. నిండనీటితో ఉన్న గుంతను గమనించని పిల్లలు ప్రమాదవశత్తు గుంతలో పడి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ట్యాంకు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి ప్రమాదకరమైన గుంతను పూడ్చివేయాలని వారు కోరుతున్నారు.



అంగన్‌వాడీ కేంద్రం ముందు తవ్వి వదిలిన గుంత

'విద్యార్థులు చదువుతో పాటు మహనీయుల చరిత్రను తెలుసుకోవాలి'

కమ్మర్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు, బలిదానాలు చేసిన మహనీయులు, దేశ సంస్కృతి సాంప్రదాయలు తధితర కొత్త విషయాలను తెలుసుకుంటు ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని కోనాసముందర్ గ్రామ సర్పంచ్ గుడిసె అంజమ్మ అన్నారు. మండలంలోని కోనాసముందర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దేశస్వాతంత్ర్యం పోరాట యోధుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన 8 మంది విద్యార్థులకు అదేగ్రామానికి చెందిన దుబాయిలోని ఉమల్ కోయిల్ బల్దియాలో ఉపాధి కార్మికులుగ పనిచేస్తున్న కొప్పెర సాంబయ్య, బలేరావు నరేష్, కలేవర్ మహేష్, ఎలిశాల మహేష్, ఈదుల్ల గంగాధర్‌లు 5 వేల రూపాయల విలువచేసే ఆంగ్ల నిఘటువులను అందజేయగా మంగళవారం పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బాలెరావు రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ ఆమందు ఆశోక్, గ్రామస్థులు, ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు రూ.లక్ష ప్రోత్సాహకాలు

భీమ్‌గల్: భీమ్‌గల్ మండలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు భీమ్‌గల్ హెల్త్, ఎడ్యూకేషన్ మోటివేషన్ చారి టేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువగల ప్రోత్సహకాలను అందజేశారు. మండల కేంద్రంలో మంగళవారం సంస్థ వ్యవస్థాపకుడు పర్స లింబాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ కొండగోదావరి , ఆదిలాబాద్ రిటైర్డ్ డిఎం, హెచ్‌వో బసంత్‌రెడ్డిలు హాజరై ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సహకాలను అందజేశారు. సంగెం వంశీ చేంగల్ (ఎంబీబీఎస్), మాలావత్ వెంకటేశ్ (లాసెట్) ఆరెపల్లి నాగేశ్వర్ (ఐఐటి) అంకిత, ఆకాంక్ష (ఇంటర్ స్టేట్ టాపర్స్), కల్యాణి (పదోతరగతి)లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందున వీరికి నగదు, శాలువ మెమోటోలతో సత్కరించారు. అలాగే అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలను మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 21 మందికి ఈ పురస్కారాలు, నగదు ప్రోత్సహకాలను అందజేశారు. అలాగే ప్రాథమిక విద్యార్థులు 100 మందికి బ్యాగులు పెన్నులు, పెన్సిల్స్‌ను, నోట్స్‌లు అందజేశారు. లక్షరూపాయల విలువగల నగదును ప్రోత్సహకాలను అందజేసిన పర్స లింబాద్రిని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మీ, ఎంపీడీవో లింగయ్య నాయక్, ఎంఈవో స్వామి, తదితరులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో ప్రోత్సాహకాలను అందజేస్తున్న డాక్టర్ బసంత్‌రెడ్డి

లెన్స్ స్టోరీ
వృథాగా మారిన మినీ వాటర్ ట్యాంక్



ఏర్గట్ల: మండలంలోని దోంచంద గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న మినీ వాటర్ ట్యాంక్‌కు నీటి వసతి లేక వృథాగా ఉంది. దీంతో అది నిరుపయోగంగా ఉంది. దానిని వినియోగంలోకి తీసుకువస్తే నీటి సమస్యల ఉండదని కాలనీ వాసులు కోరుతున్నారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

డివిజన్‌లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ అర్చన



యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న జెండా



కిసాన్‌నగర్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విదార్థుల ప్రభాతభేరి, సంస్కృతిక ప్రదర్శనలు, కరాటే, పిరమిడ్, విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ అర్చన, ఎంపీపీ, మాలవత్ కౌసల్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దొన్కంటి నర్సయ్య, ఎస్సై ప్రభాకర్, ఎంఈవో ఆంధ్రయ్య, సింగిల్ విండో చైర్మన్‌లు బద్దం భాస్కర్‌రెడ్డి, ఏలేటి గంగాధర్, మానా మోహన్‌రెడ్డి, ఎఫ్‌ఆర్‌వో సందీప్, కస్తూర్బా పాఠశాలో ఎస్‌వో గంగామణి, ఆశ్రమ పాఠశాలలో ఎస్‌వో మాధవరావు, ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ శాంతరాం, ఏపీఎం గంగాధర్, ట్రాన్స్‌కో ఏఈ శికుమార్, మండలంలోని ఆయా గ్రామలలో సర్పంచ్‌లు తమతమ జీపీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయలు ముువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. దేశ స్వాతంత్రంకోసం ప్రాణాలు ధారపోసిన జాతీయ నాయకుల సేవల్ని, త్యాగాలను స్మరించుకున్నారు, అనంతరం, వకృత్వ పోటీల్లో, క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరి లక్ష్మీభాస్కర్‌యాదవ్, ఎంపీడీవో రాజేశ్వర్, ఏవో రామకృష్ణ, సూపరింటిండెంట్ గంగాధర్, సీనియర్ అసిస్టెట్ రషీద్, టైపిష్ట్ శ్రీనివాస్, ఏఈ ఇసాక్‌అలీ, డీటీ సురేష్. ఆర్‌ఐ బిక్షపతి, వీఆర్వోలు, టీఆర్‌ఎస్ నాయకులు బద్దంచిన్నారెడ్డి, సైదు నర్సయ్య, సుంకరి మురళి, జాఫర్ హుసేన్, తేజ, రైతునాయకుడు రెంజర్లగంగారాం తధితరులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో...

మండంలోని చౌట్‌పల్లి లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు 5వందల మీటర్ల పొడవుగల జాతీయ జెండాతో ఊరేగింపు నిర్వహించారు. భారీ జెండాతో విద్యార్థుల ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది.

మెండోర: 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని బుస్సాపూర్, సోన్‌పేట్, పోచంపాడ్, దూదిగాం, చాకిర్యాల్, కోడిచర్ల, సావెల్, వెల్కటూర్ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర వేడుకల్ని జరుపుకున్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ జయంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ ఆయన పంపిణీ చేశారు. మండలంలోని పోలీస్ స్టేషన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆల పించి గౌరవ వందనం స్వీకరించారు. మెండోర చైతన్య యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తెరాస నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. నెహ్రూ యూత్ ఫ్రెండ్స్ యూత్ , న్యూ ప్రిన్స్ యూత్, అంబేద్కర్ యూత్ , ఆదర్శ యూత్ యంగ్ స్టార్ యూత్ , మిత్ర సభ్యులు జెండా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నాగంపేట్ శేఖర్, సర్పంచ్‌లు అరుణ నవీన్‌గౌడ్, జక్కుల మమతా శ్రీనివాస్, వాణి రమేష్, విజయ నర్సయ్య, రవిగౌడ్, వెంకటేష్, ఎంపీటీసీ సుమో రాజేశ్వర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోనకంటి చిన్నగంగయ్య, తెరాస, టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్, నాయకులు శేఖర్, అల్లూరి ముత్యం, లింగారెడ్డి, సుమో రాజేశ్వర్, నవీన్‌గౌడ్, పల్లె రాములు, మిట్టపల్లి వెంకట్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండలంలో 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాడవాడల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాల్లో ముువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బావయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండ గోదావరి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రమణారెడ్డి, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్యాంసుందర్, సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రిజిష్టార్ రవీందర్, ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో శంకర్, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో సుధారాణి, పంచాయితీ రాజ్ సబ్‌డివిజన్ కార్యాలయంలో డీఈఈరామారావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో స్వామి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎవో శృతి, డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్, బస్టాండ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నె సురేందర్, గ్రామ కమిటి లో వీడీసీ చైర్మన్ గంగాధర్, సొసైటీలో చైర్మన్ చౌట్‌పల్లి రవి, గ్రామ పంచాయితీలో సర్పంచ్ రవినాయక్, ఐటిఐ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, సబ్ స్టేషన్‌లో ఎఇఇ శ్రీనివాస్, ఐకేపీ,ఈజీఎస్ కార్యాలయాల్లో ఎంపీపీ కొండగోదావరి, శ్రీసాయి టెక్నికల్ సెంటర్ లో రాజేందర్, జాగృతి కార్యాలయంలో కన్వీనర్ నాగేందర్, తదితరులు జెండాను ఆవిష్కరించారు.

గ్రామాల్లో ఘనంగా జెండా పండుగ...

మండలంలో వివిధ గ్రామాల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. చేంగల్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ ఆర్మూర్ మహేష్, బడాభీమ్‌గల్‌లో స్వప్న గణేష్, గోన్‌గొపులలో కొమ్మునరేష్, ముచ్కూర్‌లో తులసీగౌడ్, పురాణిపేటలో దేవేందర్‌గౌడ్, పల్లికొండలో సౌమ్యకృష్ణ, బాచన్‌పల్లిలో లావణ్య, పిప్రిలో నరేష్, సికింద్రాపూర్‌లో ధరణి శోభన్, కుప్పకంటిలో నవ్యమధు, మెండోర కమలతో పాటు ఆయా గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు, యువజన సంఘాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణపతాకం రెపరెపలాడింది. బాల్కొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అర్గుల రాధ, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పండరినాథ్, ముప్కాల్‌లో తహసీల్దార్ విజయ్‌కుమార్, చిట్టాపూర్‌లో వీర జవాన్ ఎర్రం నర్సయ్య విగ్రహం వద్ద సర్పంచ్ తలారినర్సు గంగాధర్, ఎస్సై స్వామి గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యాధికారులు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈలు, టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, యువజన సంఘాల సభ్యులు, గ్రామాభివృద్ధి, వివిధ కుల సంఘాల సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాల్కొండలో యువజన సంఘాల ఆధ్వర్యంలో టిఆర్‌ఎస్ నేత ముత్యాల సునీల్‌రెడ్డి జెండాఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక, నృత్యప్రదర్శనలు చూపరులను అలరించాయి. ముప్కాల్‌లో ట్రిబుల్ ఐటీ ఎంపిక, టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పలువురిని శాలువా జ్ఞాపికతో స్కరించారు. క్రీడల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో అధికారులు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువజన సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలెం రజిత బాల్‌రాజ్ , తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కర్తన్ కిషన్, మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో లింగమూర్తి , ప్రాథమిక ఆరోగ్య కార్యాలయంలో డాక్టర్ అశోక్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో శ్రీహరి, ఐకేపీ కార్యాలయంలో ఎంపీఎం రఘురాంలు ముువ్వన్నెల జెండాను ఎగువేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై క్రిష్ణ, జాన్కంపేట్ కస్తూర్బా కార్యాలయంలో ప్రత్యేకాధికారిణి సత్యశీలా, వేల్పూర్ సొసైటీలో చైర్మన్ రమేష్ రెడ్డి, పచ్చల నడ్కుడ సొసైటీలో సంజీవ్, జెండాను ఎగురవేశారు. మండల పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్‌లు, టీఆర్‌ఎస్ మండల కార్యాలయంలో మిట్టపల్లి మహిపాల్, మండల కాంగ్రెస్ కార్యాలయంలో బద్దం హరికిషన్, టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నాబాల అశోక్, మోహన్, జెండాను ఎగురవేశారు. గ్రామాలలోని దేశ నాయకుల విగ్రహాల వద్ద గ్రామ కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,కుల సంఘాల భవనాలలో కుల పెద్దలు వివిద యువజన సంఘాల వద్ద యువకులు జాతీయ జెండాను ఎగురవేశారు. వేల్పూర్‌లో జరిగిన కార్యా క్రమంలో జడ్పిటిసి విమల హన్మంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రేగుల్ల రాముల, వివిధ గ్రామాలలో ఎంపీటీసీలు స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

'పది' టాపర్లకు బహుమతులు..

మండలంలోని వివిధ పాఠశాలలో పదవతరగతి టాపర్లకు ప్రోత్సహ బహుమతులు అందజేశారు. పడిగెల, అంక్సాపూర్, వేల్పూర్, మోతె, పచ్చల నడ్కుడ, కుకునూర్ లక్కోర, పాఠశాలల్లో పదవ తరగతిలో టాపర్లుగా ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులకు పలువురు సన్మానించి ప్రోత్సహ బహుమతులను అందజేశారు. అంక్సాపూర్ మండల టాపర్‌గా నిలిచిన శ్రీనిత్‌ను టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్, సర్పంచ్ పెద్ద ఇస్తారి, సన్మానించారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: మండలంలోని అన్నీ గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ముంతాజిబుద్దీన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై హరిప్రసాద్, గ్రామ పంచాయతిలో సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జడ్పీటీసీ అమితా, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, సోసైటీలో పీఏసీఎస్ చైర్మన్ నెరేళ్ళ లింగారెడ్డి, తాళ్లరాంపూర్‌లో సొసైటీలో డీసీసీబీ డైరెక్టర్ సోమచిన్న గంగారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి సన్మానం



శిరిషను సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

మెండోర : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల విద్యార్థిని కె.శీరిష జాతీయ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్‌లో రాణించినందుకు ఘనంగా సన్మానించారు. అనంతరం క్రీడా పరికరాలను అందజేశారు. ప్రవీణ్ అనే విద్యార్థి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సందర్భంగా పాఠశాల సిబ్బంది వీరిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ నవీన్‌గౌడ్, ఎంపీటీసీ సుమో రాజేశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్, పీటీశ్యామ్ , గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'దేశానికి సేవ చేయడం అదృష్టంగా భావించాలి'

ఏర్గట్ల: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన అక్కునూర్ బ్రహ్మయ్య దేశ రక్షణ, సేవకోసం 39 సవత్సరాలు మిలిటరీ ఎయిర్ ఫర్స్‌లో పనిచేశారు. దీనికి గాను ఆయనను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం అదృష్టం కావాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు సున్నపు అంజయ్య, జక్కని సంధ్యారాణి, మాజీ ఎంపీటీసీ శివన్నోల్ల శివకుమార్, వార్డు సభ్యులు కామని శివకుమార్, పన్నాల నర్సారెడ్డి, వీడీసీ సభ్యులు, యూత్ సంఘాల సభ్యులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



అక్కునూర్ బ్రహ్మయ్యను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ కల్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలానీ బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8


18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) బి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
4) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) ఎ	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) డి
6) బి	14) సి	22) బి	31) సి	40) సి	49) డి
7) సి	15) బి	23) సి	32) ఎ	41) డి	50) ఎ
8) ఎ	16) ఎ	24) ఎ	33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

ఎంపీ కవిత, తదితరులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

ధర్మపురి అరవింద్
రాజకీయ ప్రవేశంపై చర్చ

బీజేపీ వైపు మొగ్గుచూపే అవకాశం

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)
ధర్మపురి అరవింద్ రాజకీయ ప్రవేశంపై జిల్లాలో చర్చ మొదలైంది. ప్రధాని మోదీని కీర్తిస్తూ ఆయన ఇచ్చిన యాడ్‌లపై ఒకేసారి రాజకీయ పార్టీలో వేడిపుట్టింది. ఆయన రాజకీయాల్లోకి వస్తాడా అనే చర్చ అన్ని పార్టీల నేతల్లో జరిగింది. రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ చిన్న కొడుకు అయిన ఆయన వ్యాపారంలో నిమగ్నమై ఉన్నారు. తండ్రి ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మంత్రిగా ఉన్న సమయంలో కూడా రాజకీయాలోకి రాలేదు. పూర్తిస్థాయి నేతగా పని చేయలేదు. పెద్దకుమారుడు ధర్మపురి సంజయ్ నిజామాబాద్ మేయర్‌గా పని చేశారు. ఆ సమయంలో కూడా వ్యాపారంలో ఉన్న ఆయన ప్రస్తుతం ఈ యాడ్‌లు ఇవ్వడం వల్ల జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చ మొదలైంది. అరవింద్ బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నాడా అనే కోణంలో రాజకీయ పార్టీల నేతలు ఆరా తీస్తున్నారు. టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా డీఎస్ ఉండగా అరవింద్ రంగ ప్రవేశంపై ఇప్పుడు అంతా చర్చ మొదలుపెట్టారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనను అరవింద్‌ను కలిసినట్లు జిల్లా ఆ పార్టీ నేతలు ధృవీకరిస్తున్నారు. ఆయన వ్యాపార వర్గాలతో కలిసి అమిత్‌షాను కలిసినట్లు తెలిసింది. ఆయన పార్టీలోకి రావడం మాత్రం బీజేపీ నేతలు తమకు తెలవదని వారు తెలిపారు. ప్రకటనలు ఇచ్చిన ఆయన అందరిలో మాత్రం చర్చ మొదలుపెట్టించారు. జిల్లాలో రాజకీయ వేడిని మొదలుపెట్టారు. కొద్దిరోజుల్లో ఆయన ఏవైపు మొగ్గుతారోనని ఇతర పార్టీల నేతలు తెలిపారు.



వందన సమర్పణ చేస్తున్న దృశ్యం

'ఆంధ్రజ్యోతి'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంబరంగా జరిగాయి. యూనిట్ ఎడిషన్ ఇన్‌చార్జ్ గుడ్ల సంజీవ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో స్టాఫ్ రిపోర్టర్ సంపత్‌రావు, ఏడీవీటీ ఇన్‌చార్జి రాజేశ్వర్, సబ్ ఎడిటర్లు ఎన్‌వీ రావు, ప్రభాకరరావు, ప్రింటర్ రవి, ఎడిటోరియల్ అసిస్టెంట్ రవి, స్టోర్స్ ఇన్‌చార్జి భూమేష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జ్ సంజీవ్ కుమార్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అదిరెన్..

● ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు ● జిల్లా ఖ్యాతిని తెలిపేలా శకటాల ప్రదర్శన



నృత్యాలు చేస్తున్న కాకతీయ కళాశాల విద్యార్థినులు



స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీలకు పాదాభివందనం చేస్తున్న మంత్రి పోచారం

నిజామాబాద్ అర్బన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్‌గ్రౌండ్ వేదికైంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్, డీఐజీ, సీపీ, జడ్పీచైర్మన్, ఎమ్మెల్సీలు ఉదయం 10గంటలకు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, అతిథులు, అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల కవాతు అనంతరం జిల్లాలోని వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శన నిర్వహించారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన..

జిల్లా ప్రగతిని తెలిపేలా వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. కొత్తకొత్త వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయ శాఖ శకటం, డ్రిప్, పండ్లతోటల పెంపకం వంటివి వివరిస్తూ ఉద్యానవన శాఖ శకటం, అంగన్‌వాడీ కేంద్రాల విశిష్టతను వివరిస్తూ మహిళా శిశుసంక్షేమ శాఖ శకటం, చెరువుల తవ్వకంపై మిషన్ కాకతీయ శకటం, ఇంటింటికీ తాగునీరు అందించేలా మిషన్ భగీరథ శకటాలు ప్రదర్శించారు. గొర్రెల పంపిణీ గురించి జిల్లా పశువైద్యశాఖ శకటం, కేసీఆర్ కిట్, మిజెల్స్ రూబెల్లా పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటం, స్వచ్ఛతెలంగాణ-స్వచ్ఛ నిజామాబాద్ తెలుపుతూ కార్పొరేషన్ శకటాలు ప్రదర్శించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతం అలరించింది. వందే మాతరం అంటూ విద్యార్థులు దేశభక్తి గీతానికి చేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. తెలంగాణ పండుగల విశిష్టతను తెలిపేలా వాసవీహైస్కూల్ విద్యార్థులు బోనాలు, బతుకమ్మ, పండుగలపై నృత్యాలు చేశారు. నందిపేట కేజీబీవీ విద్యార్థులు హరితహారం వివరిస్తూ నృత్యం ప్రదర్శించారు. ధర్మారం సోషల్‌వెల్ఫేర్ విద్యార్థులు 277 మంది ప్రదర్శించిన తెలంగాణ బతుకమ్మ, బోనాల పాటల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు మంత్రి జ్ఞాపికలను అందజేశారు.

అవార్డుల ప్రధానం..

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉద్యోగులు విశిష్ట సేవలకు 200కు పైగా ఉద్యోగులకు మంత్రి, జడ్పీచైర్మన్, కలెక్టర్, డీఐజీ, సీపీలు అవార్డులు అందజేశారు. రాష్ట్రస్థాయి ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీత డీఎంహెచ్‌వో వెంకట్, ఆర్మూర్ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నర్సింగరావు, హరితమిత్ర రాష్ట్రస్థాయి అవార్డు కింద పాలిటెక్నిక్ ప్రిన్సిపాళ్లకు మంత్రి, కలెక్టర్ అవార్డును అందజేశారు.

అస్తుల పంపిణీ, ప్రగతి ప్రదర్శన..

మంత్రి పోచారం, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలకు రుణాలు అందజేశారు. జిల్లా ప్రగతిపై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను మంత్రి, తదితరులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ దఫేదార్‌రాజు, మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్సీలు ఆకుల లలిత, వీజీగౌడ్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారి, సీపీ దంపతులు, కలెక్టర్ పిల్లలు, కలెక్టర్ తల్లి, జేసీ రవీందర్‌రెడ్డి, తదితరులు సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు.

22న స్థాయీ సంఘ సమావేశం

ఖిల్లా: జిల్లా పరిషత్ స్థాయిసంఘ సమావేశం ఈనెల 22న జిల్లా పరిషత్ సమావేశం హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో గోవింద్ తెలిపారు. ఇటీవల కోరం లేక వాయిదా పడ్డ గ్రామీణాభివృద్ధి, విద్యా, వైద్యం శాఖలకు చెందిన సమావేశాలు వాయిదా పడ్డాయి. వాయిదాపడ్డ గ్రామీణాభివృద్ధి ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 2గంటల నుంచి వైద్య, ఆరోగ్యం శాఖలపై సమీక్షా ఉంటుందన్నారు. ఈ సమీక్షలు జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత సభ్యులు, ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు

ఖిల్లా: జిల్లాలో ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు 144 సెక్షన్‌ను అమలు పరుస్తున్నట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. రెంజల్ మండలం నీలా గ్రామంలో ఇటీవల జరిగిన ఘర్షణల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు ఒకేచోట గుమిగూడి ఉండరాదన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకారం అందించాలన్నారు.

సీఎం చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డులు



కేసీఆర్ చేతులమీదుగా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకుంటున్న బసంత్‌రెడ్డి

జక్రాన్‌పల్లి : తెలంగాణ గల్ఫ్ అధికార ప్రతినిధిగా టి.బసంత్‌రెడ్డి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందున మంగళవారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డును తెలంగాణ గల్ఫ్ అధికార ప్రతినిధి బసంత్‌రెడ్డి అందుకున్నారు. గల్ఫ్ బాదితుల సమస్యలను కేంద్ర రాష్ట్ర మంత్రులు, ఎంపి కవిత దృష్టికి తీసుకవెళ్లి ఎంపి కవిత సహకారంతో గల్ఫ్ బాధితుల సమస్యలను పరిష్కరించినందున రాష్ట్ర స్థాయి పురస్కార అవార్డుకు ఎంపిక కాగా సీఎం చేతులమీదుగా అవార్డు అందుకున్నాడు.

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్ మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రోత్సాహక అవార్డు అందుకున్నారు.



..ఆర్మూర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

రైతు బజార్ కూరగాయల ధరలు (హోల్‌సేల్)

టమాట	రూ. 30	మునిగెకాయ	రూ. 30	పుదీన	రూ. 15
బెండకాయ	రూ. 13	వంకాయ	రూ. 30	గాజరుగడ్డ	రూ. 30
బీరకాయ	రూ. 15	పాలకూర	రూ. 08	పచ్చిమిర్చి	రూ. 30
దొండకాయ	రూ. 12	మెంతికూర	రూ. 25	నిమ్మకాయ	రూ. 01
కాకరకాయ	రూ. 15	కొత్తిమీర	రూ. 13	దోసకాయ	రూ. 15
				గోబిగడ్డ	రూ. 08

ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు

ఖిల్లా: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ప్రజాపరిషత్‌లో ఉదయం చైర్మన్ దఫెదార్‌రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో పోలీసు కమిషనర్ కార్తికేయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యలయంలో వేడుకలను నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కులచారీ దివ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వరూపరాణి, సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పోలీసు స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. నగరంలోని మైనార్టీ ప్రాంతాల్లో ఆయా కాలనీలకు చెందిన నాయకులు, కాలనీకి చెందిన పెద్దలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. 27వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ముజాహిద్‌ఖాన్ కాలనీలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఒకరికొకరు శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఫులాంగ్ ప్రాంతంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పోటీపడీ మరీ జాతీయ పతాలను ఆవిష్కరించారు. ఒకే వీధిలో ఎనిమిది వరకు విడివిడిగా జాతీయ పతాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



నగరంలో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న ముస్లిం సోదరులు

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సుభాష్‌నగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. నగరంలోని టీఎన్జీవోస్ కార్యాలయం ఎదుట టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం ఎందరో అమరవీరుల పోరాట ఫలమన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కలెక్టరేట్‌లో జెండా ఎగురవేస్తున్న జేసీ



డీసీసీబీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించారు.

నిజామాబాద్ అర్బన్: జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రవీందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రమేష్, కలెక్టరేట్, డీఆర్‌వో సిబ్బంది పాల్గొన్నారు.

ఇందూరు: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగర మేయర్ ఆకుల సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్, ఎస్ఈ బాలముని, ఎంఈ, డీఈలు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ కార్యాలయంలో..

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో చైర్మన్ గంగాధర్‌రావుపట్వారీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. సీఈవో అనుపమ, జీఎంలు లింబాద్రి, సుమమాల, డీజీఎంలు గజానన్, బ్యాంకు సిబ్బంది, డైరెక్టర్లు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ ఆధ్వర్యంలో..

ది ఇందూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. బిజినెస్ మేనేజర్ రమేష్, లింగన్న, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో..

జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సంక్షేమ అధికారిణి స్రవంతి త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో..

జిల్లా కేంద్రంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ స్టేషన్ మేనేజర్ సయ్యద్ జావిద్ హుస్సేన్ జాతీయ జెండాను ఎగురవేశారు. హెల్త్ ఆఫీసర్ అశోక్‌కుమార్, సీఐ గిరిరాజు, కమ్యూనికేషన్ అధికారి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జీఆర్పీ స్టేషన్‌లో ఎస్ఐ సాయినాథ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: ఆర్టీసీలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు. నగరంలోని ఆర్టీసీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిజామాబాద్ రీజియన్ మేనేజర్ ఖుష్రోషా ఖాన్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ మేనేజర్ శరత్‌ప్రసాద్, పీవో శ్రీనివాస్, ఏవో కన్నయ్య, జనార్ధన్, డిపో మేనేజర్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈ రవీందర్, ఏడీ అంజగౌడ్, ఏఈలు, ఈఈలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో...

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఆ శాఖ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ మోహన్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రామస్వామి, జాకీర్‌ఖాన్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ కల్చరల్: దేవాదాయశాఖ కార్యాలయంలో సహాయ కమిషనర్ సోమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమలాదేవి, చిన్నయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే నీలకంఠేశ్వర ఆలయం, ఇందూరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీ.నర్సింలు జాతీయ పతాకావిష్కరణ చేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

‘మేకప్ బ్రహ్మయ్య మృతి తీరని లోటు’

నిజామాబాద్ కల్చరల్: చిత్రకారుడు, మేకప్‌మేన్ రంగస్థల దృష్యబంధు నిపుణుడు చిరుముల బ్రహ్మయ్య మృతి తీరని లోటని గౌతమి కళా సంస్థ అధ్యక్షుడు మోటూరి మురళీగుప్త అన్నారు. నాటక రంగంలో ఆయన చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. బ్రహ్మయ్య మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

నేడు బ్రహ్మయ్య అంత్యక్రియలు..

చిత్రకారుడు, మేకప్ ఆర్టిస్ట్ బ్రహ్మయ్య అంతిమ సంస్కారాలు బుధవారం జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు గోల్‌హనుమాన్ నివాసం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందన్నారు.

‘రంగస్థలానికి గొప్ప సేవచేసిన బ్రహ్మయ్య..’

రంగస్థల నటుడు, మేకప్ ఆర్టిస్ట్ బ్రహ్మయ్య లేనిలోటు తీరనిదని హరిద రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం బ్రహ్మయ్య సంస్మరణ సభ నగరంలోని వినాయక్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, కళా రంగానికి ఎనలేని సేవచేసిన బ్రహ్మయ్య ఆహార్య కళలో అపరబ్రహ్మ అని నిరూపించుకున్నారన్నారు. సినిమా రంగంలోనూ గొప్ప ప్రమాణాలను నిలిపేలా చెరగని ముద్రవేశారన్నారు. మానిక్‌భవన్‌లో ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన స్కౌట్ మాస్టర్‌గా, రంగస్థల నటుడిగా, మేకప్ ఆర్టిస్ట్‌గా విభిన్న కోణాల్లో వెలుగొందారన్నారు. ఆయన లేని లోటు రంగస్థలానికి తీరనిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాసర్ల నరేష్‌రావ్, గంట్యాల ప్రసాద్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, చింతల శ్రీనివాస్, నరసింహస్వామి, రమణస్వామి పాల్గొన్నారు.

సీఎంకు ఆహ్వాన పత్రికను అందజేసిన నెడ్‌క్యాప్ చైర్మన్



సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నెడ్ క్యాప్ చైర్మన్ అబ్దుల్ అలీం

ఇందూరు: జిల్లాకు చెందిన నెడ్‌క్యాప్ చైర్మన్ సయ్యద్ అబ్దుల్ అలీం కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను సీఎం కేసీఆర్‌కు అందజేశారు. మంగళవారం సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి 20వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న తన కుమార్తె వివాహానికి విచ్చేయాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

అలరించిన ఎట్ హోం కార్యక్రమం

నిజామాబాద్ అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ యోగితారాణా జిల్లా అధికారులకు మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఎట్‌హోం కార్యక్రమం అలరించింది. బాల్‌భవన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖ మెజీషియన్ రంగనాథ్ ప్రదర్శించిన మ్యాజిక్ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ యోగితారాణా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రతీఒక్కరు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ప్రతీ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నగరంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఆకుల లలిత

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నగరంలోని పలు పార్టీ కార్యాలయాలు, పలువురు నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

● ఆఫీసర్స్ క్లబ్‌లో..

కలెక్టరేట్‌లోని ఆఫీసర్స్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ యోగితారాణా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్‌క్లబ్ ప్రతినిధులు బాబన్న, కౌలయ్య, తదితరులు పాల్గొన్నారు.

● మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో..

నగర మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో నగరంలోని పలు డివిజన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 15 డివిజన్‌లలో ముఖ్య కూడళ్లలో మాజీ మేయర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

● మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో..

నగరంలోని పలు డివిజన్‌లలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట నగర అధ్యక్షులు కేశవేణు, నాయకులు నాగరాజు, బంటురాము, బొబ్బిలిరామకృష్ణ, విక్కి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్

● ధర్మపురి జిల్లాలో..

తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా కేంద్రంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ధర్మపురి జిల్లా రిటర్నింగ్ అధికారిగా నియమితులైన ఆయన అక్కడ జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తమిళనాడు కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

● ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆధ్వర్యంలో..

ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆధ్వర్యంలో నగరంలోని పలు డివిజన్‌లలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వ డివిజన్‌తోపాటు పలు డివిజన్లలో జెండావిష్కరణ చేశారు. మహిళా నా యకులు ఉష, చంద్రకళ, రాజిరెడ్డి పాల్గొన్నారు.

శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో జెండా పండుగ

ఇందూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో జెండా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని జెండాగల్లిలో టీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ చింతకాయల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ ఆకుల సుజాతశ్రీశైలం విచ్చేసి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అంతిరెడ్డి లత, యూత్ సభ్యులు భాస్కర్, ఫని, హరీష్, అరవింద్, రాహుల్, లింబాద్రి, అఖిల్, శ్రావణ్ పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



రాధాకృష్ణ విద్యానికేతన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



శ్రీకృష్ణ యాదవసంఘం ఆధ్వర్యంలో ..

అమరుల త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పెద్దబజార్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలోనున్న సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండాను కంజర భూమయ్య ఎగరవేశారు. ఈ సందర్భంగా కే.భూమయ్య మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస సంకెళ్ల నుంచి నేటిరోజున భారత ప్రజలు విముక్తి చెంది 71 సంవత్సరాలు అవుతుందన్నారు. ఎందరో మహానుభావులు అమరత్వం ఫలితంగా బ్రిటిష్ సామ్రాజ్యవాధులు మనదేశం నుంచి వెడలిపోయారని, ఏజెంట్లు నేటికీ మనదేశ సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పీ.సుధాకర్, జిల్లా నాయకులు బోసుబాబు, వై.ఓమయ్య, కే.రాజన్న, లక్ష్మయ్య, దేవరాజ్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..

జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ నీలి రాంచందర్ మువ్వన్నెల జెండా ఎగురవేసిన అనంతరం రెడ్‌క్రాస్ వాలంటీర్లు జాతీయ గీతం ఆలపించారు. జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహనరావు, జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘం వ్యవస్థాపకుడు ఎం. గోవర్ధన్, రెడ్‌క్రాస్ కార్యదర్శి బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ డాక్టర్ కౌలయ్య, అర్బన్ చైర్మన్ బల్వాన్, బొబ్బిలి చిన్నారెడ్డి, మెడికల్ అధికారి డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పోచయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాధాకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో..

నిజామాబాద్ కల్చరల్: రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని గాయత్రీనగర్ చౌరస్తాలో జెండా ఎగురవేసి 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం 2015, 2016 సంవత్సరాలకుగానూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నవారికి ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొద్దుల దేవేందర్, ఉపాధ్యక్షుడు సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సందనల సాయికుమార్, కట్కం రాజేందర్, ఎస్.సతీష్, బిట్ల నీలేష్, పుప్పాల వికాస్, పుప్పాల విశాల్, తిమ్మపురం దిలీప్, మహేష్‌కుమార్, యశ్వంత్ తదితరులు పురస్కారాలను అందుకున్నారు.

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో..

నగరంలోని కసాబ్‌గల్లీలోని ఆర్య సమాజ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ధనాలకోటి వెంకట్‌నర్సయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రామకృష్ణా విద్యానికేతన్‌లో..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని శివాజీనగర్ రామకృష్ణా విద్యానికేతన్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రాల శ్రీనివాసాచార్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకుని ప్రతి పనిలో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శశిరేఖ, మాధురి, స్వప్న, ఎం.శారద, లలిత, శారద, మానస, లక్ష్మీప్రియ, లక్ష్మీప్రసన్న, సావిత్రి, రమేష్, రాజాగౌడ్, బ్రహ్మం, సేనాపతి శ్రీనివాస మూర్తి (పంతులు), బ్రహ్మం, రాజాగౌడ్, రాజు, నరేందర్, సన్నిత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో..

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని కోటగల్లిలోగల సంఘ భవనంలో అధ్యక్షుడు శ్రీహరియాదవ్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో..

పెద్దబజార్: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, సుభాష్ మాట్లాడుతూ, త్యాగమూర్తుల సేవలను కొనియాడారు. ఈ సంవత్సరం నూతనంగా ఎంపికైన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం మొదటిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గసభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లతో పాటు పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందూరు : అలాగే వెలమ సంఘం, ముదిరాజ్ సంఘం కార్మిక భవన్, రైల్వేగేట్ పరిరక్షణ సమితి, పెరిక సంఘం, రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్, వాసవి వనితా క్లబ్, తెలంగాణ ఉద్యమ సమితి, బీసీ సంక్షేమ సంఘం, లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

వివిధ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇందూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. నగర మేయర్ ఆకుల సుజాత, నాయకులు రాంకిషన్‌రావ్, మురళి, సుజిత్‌సింగ్ ఠాకూర్, భక్తవత్సలం, సత్యప్రకాష్, ఎఎస్ పోశెట్టి, సురేందర్, రాజేంద్రప్రసాద్, ప్రవీణ్, ఈర్ల శేఖర్, టీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో..

వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని పెద్దబజార్‌లో వైఎస్సార్ అభిమాని భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పులివెందుల నుంచి వచ్చిన రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. సుధాకర్, రామకృష్ణ, మోహన్, గంగాధర్, శ్యామ్‌కుమార్, చంద్రమౌళి, రాజుబాబు, శివ నందస్వామి, భిక్షపతి, దత్తు, నర్సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ జెండా ఆవిష్కరించారు. గాంధీచౌక్‌తో పాటు రైల్వేస్టేషన్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ ఆకుల లలిత, అర్బన్ ఇంచార్జి మహేష్‌కుమార్ గౌడ్, నాయకులు కేశవేణు, రత్నాకర్, బంటురాము, బొబ్బిలిరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట టీడీపీ నగర అధ్యక్షుడు బాలకిషన్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు వినోద్, రాజమల్లు, సురేష్, మన్నాన్, రవి, నర్సింహులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

భారతదేశపు 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ, టక్కరి హన్మంత్‌రెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, బి.బాల్‌రాజ్, జాలిగం గోపాల్, యెండల సుధాకర్, న్యాలం రాజు, సుగుణ, భరత్ భూషన్, మల్లేష్, యాదవ్, బుస్సాపూర్ శంకర్, మచ్చల్ శ్రీనివాస్, స్వామి, యాదవ్, నాగరాజ్, నాంచారి శైలజ, మునీర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
16
నిజామాబాద్ రూరల్
నిజామాబాద్ । బుధవారం 16 ఆగస్టు 2017
నిజామాబాద్ రూరల్ । డిచ్‌పల్లి । సిరికొండ । ధర్పల్లి । జక్రాన్‌పల్లి । మోపాల్ । ఇందల్వాయి

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గోపూజ

ధర్పల్లి: స్థానికంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులను రక్షించుకునే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. గోవులను రక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవీ క్లబ్ గవర్నర్ మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు గంగాధర్, దాసు, మహేష్, రాములు, ప్రసాద్, గంగాబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నిజామాబాద్ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ఆయా గ్రామాల్లో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యాదగిరి, డీటీవో కార్యాలయంలో డీటీవో వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ కార్యాలయంలో ఏడీ మహీపాల్, విజయ డెయిరీలో జీఎం మధుసూదన్, పశుగణాభివృద్ధి సంఘ కార్యాలయంలో చైర్మన్ చక్రపాణి, జిల్లా జైలులో జైలు సూపరింటెండెంట్ కళాసాగర్, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్‌లో మేనేజర్ రాజీవ్, రాష్ట్ర గిడ్డంగుల కార్యాలయంలో మేనేజర్ రషీద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ

మోపాల్: మండలంలోని బోర్గాం (పీ) పంచాయితీలో సర్పంచ్ చిల్క సాయిలు, పీఏసీఎస్‌లో చంద్రశేఖర్‌రెడ్డి ముదక్‌పల్లి పీఏసీఎస్‌లో ముప్ప గంగారెడ్డి, మోపాల్ పీఏసీఎస్‌లో గంగాప్రసాద్, బోర్గాం(పీ) పీఏసీఎస్‌లో అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నిజామాబాద్ పీఏసీఎస్‌లో అంతరెడ్డి రాజిరెడ్డి, ముదక్‌పల్లిలో సర్పంచ్ అల్లూరి సాయిరెడ్డి, న్యాల్‌కల్‌లో సర్పంచ్ సువర్ణ, మోపాల్‌లో సర్పంచ్ గణపతి, కంజర్‌లో లలిత, కులాస్‌పూర్‌లో సర్పంచ్ జమీలాబేగం, మోపాల్ టీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

డిచ్‌పల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్, టీయూలో వీసీ సాంబయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దాసరి ఇందిర, ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ సాంబయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాంబాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కట్ట నరేందర్‌రెడ్డి, సీఐ కార్యాలయంలో సీఐ తిరుపతి, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో గంగాధర్, పీహెచ్‌సీలో వైద్యాధికారి శిల్ప, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో అశోక్‌శర్మ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాందాస్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ గణేష్, కస్తూర్బాలో ప్రిన్సిపాల్ విద్య, తిరుమల ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ ఉపాధ్యక్షుడు విఠల్, బీజేపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ప్రదీప్‌గౌడ్, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు కృష్ణ, కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నడిపల్లి సర్పంచ్ తాండ్ర అంజయ్య, 400కేవీ సబ్‌స్టేషన్ వద్ద ఏడీఈ రాజరెడ్డి, ధర్మారం (బీ) సచివాలయం వద్ద సర్పంచ్ ఈదర కస్తూరి, మానవత సదన్ వద్ద కేర్‌టేకర్ రమేష్, రాంపూర్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ తారాచంద్, బర్ధిపూర్ విండో వద్ద చైర్మన్ నాగార్జున, ఖిల్లా డిచ్‌పల్లి విండో చైర్మన్ జైపాల్, మెంట్రాజ్‌పల్లి విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఇందల్వాయి విండో చైర్మన్ మొచ్చగోపాల్, ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్, మిట్టాపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ గాంధారి రాజు, వివిధ సచివాలయాల వద్ద సర్పంచ్‌లు జెండా ఎగురవేశారు.


మోపాల్‌లో ర్యాలీగా వస్తున్న విద్యార్థులు

ధర్పల్లి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ఇమ్మడి గోపి జాతీయ జెండా ఎగరవేశారు. తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో గణపతి, సర్పంచ్ కర్క గంగారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీలు సుజావుద్దీన్, సరోజన, మోహన్‌లాల్, హేమలత, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నల్ల హన్మంత్‌రెడ్డి, రమేష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, గంగాదాసు, మండల బంజారా భేరి అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, ఏపీఎం సునీత, ఏపీవో తులసీరాం, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్, హెచ్‌ఎం గోవర్ధన్, కస్తూర్బా స్పెషలాఫీసర్ సుమలత పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ అప్పల పెద్దరాజన్న, వైస్ ఎంపీపీ చంద్రకళ, జడ్పీటీసీ తనూజరెడ్డి, ఎంపీడీవో మహలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగారం, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సంజీవ్‌కుమార్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌గౌడ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రవీందర్‌రెడ్డి, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సత్తెవ్వ, అర్గుల్ పంచాయితీలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజేందర్, బ్రాహ్మణపల్లి పంచాయితీలో సర్పంచ్ భూమిక, ఉపసర్పంచ్ శేఖర్, నారాయణపేట్, లక్ష్మాపూర్, మునిపల్లి, కలిగోట్, సికింద్రాపూర్, పడకల్, తొర్లికొండ, కేశ్‌పల్లి, కొలిప్యాక్, పుప్పాలపల్లి, మనోహరబాద్ పంచాయితీల్లో భాస్కర్‌రెడ్డి, సవిత, సాయన్న, గంగాధర్, సునీత, సుమలత, లక్ష్మి, రేణాబాయి, మంజుల, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిరెడ్డి, మునిపల్లి, అర్గుల్, బ్రాహ్మణ్‌పల్లి, కొలిప్యాక్ సింగిల్‌విండోల్లో విండో చైర్మన్లు ఎన్.సాయిరెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, గంగారెడ్డి, నర్సయ్య జెండాలను ఆవిష్కరించారు. జక్రాన్‌పల్లి హైస్కూల్‌లో 10 జీపీఏ సాధించిన సౌమ్య, రచనలను ఎంఈవో శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్‌ఎం వేముల నాగభూషణం, ఆదర్శ పాఠశాలలో పది జీపీఏ సాధించిన శివాని, బాసర ఐఐఐటీకి ఎంపికైన పదిమంది విద్యార్థినులను ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఇదిలావుండగా, ఎంపీడీవో మహలక్ష్మి, ఎంఈవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులు అందుకోగా, మండలంలోని మనోహరబాద్ గ్రామం జిల్లాస్థాయిలో ఆదర్శ గ్రామంగా ఎంపికైంది.


ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


వర్సిటీలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న వైస్ ఛాన్సలర్


జక్రాన్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..

'గోపాలమిత్రలు పాడిరైతులకు అండగా ఉండాలి'

నిజామాబాద్ రూరల్: జిల్లాలో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గోపాలమిత్రలు అందుబాటులో ఉండాలని పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ టీ.చక్రపాణి అన్నారు. మండలం సారంగపూర్‌లోని సంఘం కార్యాలయంలో గోపాలమిత్రల ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో పాడి రైతులను చైతన్యవంతులను చేసి, వారికి అండగా ఉండేందుకు గోపాలమిత్రలను నియమిస్తున్నామన్నారు. నాలుగునెలల శిక్షణా కాలంలో గోపాలమిత్రలకు పాడిరైతులపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తయినవారిని ఆయా క్లస్టర్లలో నియమిస్తామన్నారు. ముందుగా వారికి 3,500 రూపాయల గౌరవ వేతనంతో వారి సేవలు పాడి రైతులకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 45 మంది గోపాలమిత్రలున్నారని, ఈసారి 27 మంది శిక్షణ పొందుతున్నారని, దీంతో పూర్తిస్థాయిలో గోపాలమిత్రల సేవలను వినియోగించుకుని జిల్లాలో పాడిరైతుల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీపే సీఈవో భరత్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

● పరామర్శించిన మండవ

డిచ్‌పల్లి: ధర్మారం(బీ) మండలంలో 101 సంవత్సరాల గోరెంట్ల అనంతమ్మ మంగళవారం ఉదయం మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అందరితో కలిసిమెలసి ఉండే అనంతమ్మ మృతిచెందేవరకు ఆరోగ్యంతోనే ఉన్నారని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అనంతమ్మ కుటుంబసభ్యులను మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు రావుల బ్రహ్మానందం, నాగార్జున, నాయుడు ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎడవెల్లి సోమనాథ్ తదితరులు ఉన్నారు.

'తెలంగాణ అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి'

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్నారని, మూడేళ్ల కాలంలో తెలంగాణ జిల్లాలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయని ఎమ్మెల్సీ వీజీగౌడ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మండలంలోని రాంపూర్‌లో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి మరువలేనిదని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్నారన్నారు. అన్ని గ్రామాల్లో ఇంగ్లిష్ బోధన కోసం గురుకుల పాఠశాలలను నెలకొల్పుతున్నారన్నారు. వివేకానందునికి విగ్రహం నెలకొల్పగానే సరిపోదని, ఆయన జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరపాలన్నారు. ఈ సందర్భంగా వీజీగౌడ్‌ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ తారాచంద్, ఎంపీపీ ఇందిర, పార్టీ నాయకులు కృష్ణ, నర్సయ్య, ఏ.గంగాధర్‌గౌడ్, పద్మారావు, సాయిలు, గంగాధర్, సురేష్, గాండ్ల లక్ష్మీనారాయణ, పరమేశ్వర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేందర్, మహేష్, వెంకటేశం, లింగయ్య, లక్ష్మయ్య, గణేష్, హెచ్‌ఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్


రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


రుద్రూరు తహసీల్ కార్యాలయంలో గౌరవవందనం చేస్తున్న దృశ్యం


కోటగిరి తహసీల్ కార్యాలయంలో..


నవీపేటలో రెవెన్యూ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్


జానకంపేటలో దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు


వర్నిలో జెండావిష్కరిస్తున్న జడ్పీటీసీ


రెంజల్ మండల పరిషత్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మొబిన్‌ఖాన్

బోధన్‌టౌన్/బోధన్‌రూరల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. బోధన్ పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్, కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్‌జడ్జి శివరాం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య జెండాను ఆవిష్కరించారు.

నవీపేటలో..
నవీపేట: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

కోటగిరిలో..
కోటగిరి: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ శంకర్, నాయకులు కొట్టంమనోహర్, పీ.మోహన్‌రావు, బర్లసాయిలు, డాక్టర్ పీరయ్య, సలీమొద్దీన్, రమేష్, శ్రీనివాస్, విండో ఉపాధ్యక్షులు సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..
ఎడపల్లి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపారసంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, సొసైటీలు, పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రెంజల్‌లో..
రెంజల్: మండలంలోని మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునిప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వర్నిలో..
వర్ని: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జడ్పీటీసీ గుత్పభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చింగ్లీబాయిభజ్యానాయక్,మార్కెట్‌కమిటీ చైర్మన్ నారోజి గంగారాం, ఎస్సై అంజయ్య, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో వేణుగోపాల్, ఐకేపీ ఏపీఎం భాస్కర్ పాల్గొన్నారు.

రుద్రూరులో...
రుద్రూరు: మండలంలోని మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునిప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల వైస్‌ఎంపీపీ సంజీవ్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తిరాము, ఎంపీటీసీలు పట్టెపురాములు, తోటవిజయలక్ష్మీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

'ప్రగతిపథంలో బోధన్ డివిజన్'

బోధన్: బోధన్ డివిజన్ ప్రగతి పథంలో నడుస్తుందని మరింత ప్రగతి సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మార్చ్‌ఫస్ట్ నిర్వహించగా సబ్‌కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్, తహసీల్దార్ గంగాధర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ హబీబ్‌ఖాన్, ఏఎంసీ చైర్మన్ ముంతాజ్‌కరీం, ఐసీడీఎస్ సీడీపీవో లలితాకుమారి తదితరులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినుల నృత్యాలు

గాయపడ్డ జాతీయ పక్షి పోలీసులకు అప్పగింత

వర్ని: మండల కేంద్రం పరిధిలోని కోటయ్య క్యాంపులో ఆదర్శ పాఠశాల ఆవరణలో మంగళవారం జాతీయపక్షి నెమలి గాయాలపాలైంది. నెమలి ఎగిరేయత్నంలో కరెంటు తీగలకు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయింది. గాయాలపాలైన నెమలిని తగిలేపల్లి గ్రామస్థులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో వర్ని ఎస్సై అంజయ్యకు పోలీసుస్టేషన్‌లో అప్పగించగా ఎస్సై అంజయ్య నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌భారీ, ప్రశాంత్, గుజ్జనారాయణ, పాల్గొన్నారు.

అడవిపంది దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు

వర్ని: మండలం హుమ్నాపూర్ గ్రామశివారులో మంగళవారం అడవిపంది దాడిలో గోసం రాములు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామ శివారులోకి వెళ్లిన గోసంరాములుపై అడవిపంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

నవీపేట: ఇటీవల పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నాళేశ్వర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బి.కమలాకర్‌రావు మంగళవారం పాఠశాలలో గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమలాకర్‌రావు మాట్లాడుతూ కంట్రిబ్యూషన్ పింఛన్ స్కీంను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించేంత వరకు సంఘం తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగరావు, ఉపసర్పంచ్ సాయన్న, కారడిలక్ష్మణ్, హెచ్‌ఎం సునీత, నవీన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ట్రైబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థికి ఆర్థిక చేయూత

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నందిని ట్రైబుల్ ఐటీకి ఎంపిక కావడంతో పాఠశాల తరపున ఆర్థిక చేయూత నందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 7వేల నగదును అందించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజీమొద్దీన్, ఉపాధ్యాయులు కిషోర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు పండ్ల పంపిణీ

బోధన్‌రూరల్: బోధన్‌పట్టణంలోని సబ్‌జైలులో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోధన్ న్యాయవాదులు ఖైదీలకు పండ్లను పంపిణీ చేశారు. జైలు సూపరిండెంట్ గంగాకృష్ణ, న్యాయవాదులు విద్యాసాగర్, ఈశ్వర్, శంకర్, సమ్మయ్య, మోహన్‌కుమార్, సూర్యప్రకాష్, అజయ్‌పాల్గొన్నారు.

రూ.60వేల విరాళాన్ని అందజేసిన పూర్వ విద్యార్థులు

ఎడపల్లి: మండలంలోని జానకంపేట ఉన్నత పాఠశాల 2000-01పదో తరగతి పూర్వ విద్యార్థులు సుమారు 60వేల రూపాయల వాటర్‌ఫ్రిజ్ పాఠశాలకు విరాళంగా అందజేశారు. గ్రామపెద్దలు, గతంలో పని చేసిన ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.